RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను


జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 11 ఆదివారం 17 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆర్డర్..
- కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా అతలాకుతులం
- హైదరాబాద్ రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి
- రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అలెర్ట్ చేశారు
- భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమే అయ్యాయి
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు
- బృందాలుగా మోహరించాలని ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి, విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించారు
- హైడ్రా, జీహెచ్ఎంసీ అప్రమత్తం




కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా అతలాకుతుల అవుతోంది. ఇక హైదరాబాద్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. అయితే లోతట్టు ప్రాంతాలు కూడా జలమయం కూడా అవుతున్నాయి. రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అలెర్ట్ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆ పూర్తి సమాచారం తెలుసుకుందాం.గత - మిగతా 2 లో

## పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?




కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు

మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు

పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ

ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణం

గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు

## కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు



ప్యాకేజీ తీసుకుని స్క్రిప్ట్ చదువుతారంటూ జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణ

ప్రతి పార్టీలోనూ కోవర్టులు ఉండటం సహజమని వ్యాఖ్య

రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలని రాజకీయ వర్గాల్లో చర్చ

జగ్గారెడ్డి వ్యాఖ్యలు పార్టీలో అంతర్గతంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి

తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీలోనే బీజేపీ కోవర్టులు ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు నేతలు ప్యాకేజీలు - మిగతా 2 లో

## మరో అల్పపీడనం

## రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు



వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం

రానున్న మూడు రోజులు కోస్తాంధ్రకు భారీ వర్షాలు

రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు జల్లుల అంచనా

మంగళవారం వరకు మత్స్యకారులకు వేటపై నిషేధం

ఆదివారం పలు కోస్తా జిల్లాల్లో కుండపోత వర్షాలకు అవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ కీలక వర్ష సూచన జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో ఆగస్టు 18, సోమవారం నాటికి మరో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇప్పటికే ఉన్న అల్పపీడనానికి ఇది తోడవడంతో, రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఈ అల్పపీడనాల ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అదే సమయంలో - మిగతా 2 లో

## భారత పర్యటనకు రానున్న చైనా విదేశాంగ మంత్రి




సరిహద్దు సమస్యపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో చర్చలు

విదేశాంగ మంత్రి జైశంకర్‌తోనూ ద్వైపాక్షిక సమావేశం

గల్వాన్ ఘర్షణల తర్వాత సంబంధాల పునరుద్ధరణకు ఇరుదేశాల ప్రయత్నాలు

ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే సూచనలు

ఇరు దేశాల మధ్య ప్రత్యేక ప్రతినిధుల (ఎస్ఆర్) స్థాయిలో 24వ విడత చర్చలు జరుగుతాయని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది

## భారత్‌కు వ్యోమగామి శుభాన్షు శుక్లా

- ప్రధాని మోదీని కలిసే అవకాశం
- స్వదేశానికి తిరిగి వస్తున్న వ్యోమగామి శుభాన్షు శుక్లా
- ఐఎస్ఎస్‌కు వెళ్లొచ్చిన తొలి భారతీయుడిగా ఘనత
- 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా గుర్తింపు
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా కూడా శుభాన్షు నిలవడం విశేషం
- జూన్‌లో యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుభాన్షు బృందం అంతరిక్షంలోకి వెళ్లింది
- 1984లో రాకేశ్ శర్మ సోవియట్ యూనియన్ మిషన్‌లో భాగంగా రోదసిలోకి వెళ్లారు



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి పయనమయ్యారు. అంతరిక్ష యాత్ర తర్వాత తొలిసారిగా భారత్‌కు వస్తున్న ఆయన భారత అడుగుపెట్టనున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యే అవకాశాలున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి.భారత్‌కు బయల్దేరిన విషయాన్ని శుభాన్షు శుక్లా సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోను పోస్ట్ చేస్తూ, తన కుటుంబ సభ్యులు, స్నేహితులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆగస్టు 23న జరగనున్న జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో కూడా ఆయన పాల్గొంటారని సమాచారం.ఈ ఏడాది జూన్‌లో యాక్సియం-4 - మిగతా 2 లో

## ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు

# నమ్మకానికి నిదర్శనం

- మీ ఉచిత బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి సాధికరత ఏంటో చూపించాలని మహిళలకు పిలుపునిచ్చారు
- సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు
- స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక స్త్రీ శక్తి పథకం
- రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది
- సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మహిళలు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉచిత బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు ప్రారంభించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం వేదికగా ట్వీట్ చేశారు. మీ ఉచిత బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి సాధికరత ఏంటో చూపించాలని మహిళలకు పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళల కోసం కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని కానుకగా ప్రకటించింది. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం - మిగతా 2 లో

## సీఎం చంద్రబాబుకు థాంక్స్ చెప్పిన రజనీకాంత్

- రజనీకాంత్ సినీ పరిశ్రమలోకి వచ్చి 50 ఏళ్ల పూర్తి
- రజనీకి సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ విషెస్
- తనకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, పీఎంకు ధన్యవాదాలు తెలిపిన సూపర్ స్టార్
- చంద్రబాబు మాటలు తన మనసును తాకాయంటూ థాంక్స్ చెప్పిన తలైవా



సూపర్ స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తయిన సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినీ జీవితాన్ని అనేక వినూత్న పాత్రలతో, సామాజిక స్పృహ - మిగతా 2 లో

## పాక్ ఉగ్రవాదులతో ధర్మవరం వాసికి సంబంధం - సత్యసాయి జిల్లాలో కలకలం




మార్కెట్ వీధిలోని ఓ టీస్టాల్‌లో పనిచేస్తున్న నూర్ మహమ్మద్‌ను ఇంటెలిజెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు

నూర్ మహమ్మద్ తరచూ పాకిస్థాన్ కు ఫోన్లు చేస్తున్నాడని, అక్కడి ఉగ్రవాదులతో చాటింగ్ చేస్తున్నాడని అధికారవర్గాల సమాచారం

# సంపాదకీయం

## పార్టీపర రిజర్వేషన్లు మోసపూరిత ఆలోచన

అధికారమనే పులి మీద స్వారీ చేయాలని కలగనేవాడు ముందుగా ప్రమాద సమయంలో ప్రాణాపాయం లేకుండా దాన్నుంచి దిగడం నేర్చుకోవాలి. అట్లా దిగడం నేర్చుకోనట్లయితే అంతిమంగా పులికి ఆహారం కావాల్సి వస్తది. ఇప్పుడు 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పరిస్థితి అలాగే ఉన్నది. రాహుల్ గాంధీకి ఉన్నంత చిత్తశుద్ధి తెలంగాణ పాలకులకు లేకపోవడం తోనే 42శాతం రిజర్వేషన్లు అమలు కావడం లేదనేది బహుజన బుద్ధిజీవుల వాదన. 2023 ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ జడ్చర్ల సభలో ప్రసంగిస్తూ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేపాడుతామని హామీ ఇచ్చాడు. ఈ హామీ మేరకు రేవంత్‌రెడ్డి సర్కారు ఫిబ్రవరి 4, 2024 నాడు కేబినెట్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే అసెంబ్లీలో ఫిబ్రవరి 16న తీర్మానం చేసింంద్రు. ఎనిమిది నెలలు ఆలస్యంగానే అయినా అక్టోబర్ 10 (2024) నాడు కులగణన కోసం ఉత్తర్వులు జారీచేసింంద్రు. ఈ మేరకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన నవంబర్ 6 - డిసెంబర్ 25, 2024 మధ్య కాలంలో జరిగింది. తర్వాత ఫిబ్రవరి 2025లో మిగిలిపోయిన వారి కోసం రెండో విడత కులగణన కూడా జరిగింది. ఈ సర్వే ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం మార్చి 17, 2025 నాడు రెండు వేర్వేరు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఇందులో విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేది ఒక బిల్లు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించినది రెండో బిల్లు. ఇప్పుడు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాల బిల్లుని అసలు పట్టించుకోవడం లేదు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుపైనే శ్రద్ధ చూపిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్ణీత కాల వ్యవధిలో ఎన్నికలు జరపనట్లయితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతుండడంతో ఈ హడావిడి నడుస్తున్నది. అట్లాగే సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు కూడా ఆదేశించింది. ఈ రెండు బిల్లులకు అసెంబ్లీలో అన్ని పక్షాలు మద్దతు ప్రకటించాయి. ఏకగ్రీవంగా ఆమోదాన్ని తెలిపాయి. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లులు ఆమోదించుకునేందుకు అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకువెళతానని హామీ కూడా ఇచ్చాడు. అయితే రాజకీయ ఎత్తుగడలో భాగంగా అఖిలపక్షంగా వెళ్ళి ప్రధానిని కలిసి విన్నవించుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ ఆ దారిన కాకుండా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చింది. నిజానికి అసెంబ్లీలో మద్దతు ఇచ్చినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయని భారతీయ జనతాపార్టీ ఇప్పుడు ముస్లింలను బీసీల నుంచి తొలగించాలి అనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నది. అఖిలపక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకపోయి అందుకు కలిసి రాని పార్టీలను ప్రజల ముందట దోషిగా నిలబెట్టేందుకు అవకాశమున్నప్పటికీ ఆ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకోలేదు. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న సమయంలో గవర్నర్ ఆర్డినెన్స్ అదే విషయమై జారీ చేయడానికి వీలుండదని న్యాయనిపుణులు తేల్చి చెప్పినా రేవంత్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ విషయంలో అడ్వకేట్ జనరల్ సలహా కూడా తీసుకున్నామని ప్రకటించారు. మరి ఇంత పకడ్బందీగా తయారు చేసిన 285ఎ - ఎ పంచాయతీరాజ్ బిల్లు సవరణ ఆర్డినెన్స్ ఇప్పటికీ జారీ కాలేదు. గవర్నర్ ఈ బిల్లుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదం తెలుపడు అని కచ్చితంగా తెలిసినప్పటికీ రాజకీయ క్రీడలో భాగంగా సవరణ బిల్లుని గవర్నర్‌కు పంపించారు. ఈ బిల్లు ఇట్లా ఉండగానే ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చారు. ప్రధానిని కలిసి షెడ్యూల్ - 9లో రిజర్వేషన్లు చేర్చాలని ఒత్తిడి పెంచాల్సింది. కానీ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రపతి అప్పాయింట్‌మెంట్ ఇవ్వకుండా బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇవన్నీ బీసీ బిల్లు అమలు పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకించేలా చేస్తున్నాయి. ఇప్పుడు రాహుల్‌గాంధీ ప్రధాని అయితేగానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు అని రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పిండు. నిజానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు నుంచే షెడ్యూల్ - 9లో తెలంగాణ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చాలని పోరాటం చేసేది. అట్లా గాకుండా బీసీల ప్రయోజనాలు తాము మాత్రమే రక్షించగలం అనే ఒక నాటకీయతను ముందుకు తెచ్చింంద్రు. జయలలిత ముఖ్యమంత్రిగా ఉండి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావుపై ఒత్తిడి తీసుకువచ్చి షెడ్యూల్ - 9లో చేర్పించి తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లను సాధించుకున్నారు. ఆ మార్గాన్ని సరిగ్గా వినియోగించుకొని అందుకు అడ్డుపడినట్లయితే బీజేపీని దోషిగా నిలబెట్టడానికి అవకాశమున్నప్పటికీ ఆ దిశలో రేవంత్ సర్కార్ చర్యలు శూన్యం. అఖిలపక్షంతో పాటు ఢిల్లీని తెలంగాణ ప్రజలతో దిగ్బంధనం చేయడానికి అవకాశమున్నప్పటికీ కాంగ్రెస్ సర్కారు ఆ దిశలో ఆలోచించలేదు. బీసీల పట్ల వారికి చిత్తశుద్ధి లేదని ఈ చర్యలు నిరూపిస్తున్నాయి. ఇప్పుడు 42శాతం పార్టీపరంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కొత్త రాగమెత్తుకున్నది. ఈ విషయమై రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో చెప్పిండు కూడా! కాంగ్రెస్ పార్టీది మొదటి నుంచి మోసపూరిత ఆలోచన విధానమే! 2023 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు బీసీలకు అసెంబ్లీ టికెట్లు జైపూర్ తీర్మానం మేరకు కేటాయిస్తామని నమ్మబలికారు. తీరా నామినేషన్ దాఖలు చేసే తుదిగడువు దగ్గర పడుతున్న కొద్దీ తాత్సారం చేసి 34 సీట్లకు బదులు 19 సీట్లు కేటాయించారు. అందులో నాలుగు సీట్లు ఓల్డ్ సిటీలో ఇచ్చారు. అంటే ఇవన్నీ ఓడిపోయే సీట్లే అని తెలిసే వారికి కేటాయించారు. 42శాతం పార్టీపరంగా ఇచ్చినప్పటికీ అగ్రకులాల నాయకులు పార్టీలకు అతీతంగా బదులుకొని ఓడిపోయే సీట్లల్లో బీసీలను నిలబెట్టి, గెలిచే సీట్లను రెడ్లు, వెలమలకు కేటాయించే అవకాశమున్నది. చట్టపరంగా రిజర్వేషన్లు ఉన్నప్పుడు మాత్రమే బీసీలకు వాటా దక్కుతుంది. లేనట్లయితే అన్ని పార్టీలు కలిసి ఓడిపోయే సీట్లల్లో బీసీలకు టికెట్లిచ్చి, తర్వాత బీసీలకు టికెట్లిస్తే ఓడిపోతారు కాబట్టి వారికి టికెట్లివ్వకూడదు అనే నరేషన్‌ని ప్రచారంలో పెడుతారు. ఇప్పటికైనా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు స్థానిక ఎన్నికలు వాయిదా వేయాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలి. తాము పకడ్బందీగా చేశామని చెప్పుకుంటున్న కులగణన వివరాలను కోర్టు ముందుంచి 50 శాతం సీలింగ్ ఎత్తివేతకు న్యాయ పోరాటం చేయాలి. లేదంటే తెలంగాణ బీసీలందరినీ ఢిల్లీకి తరలించి రైతుల మాదిరిగా దేశ రాజధానిని దిగ్బంధం చేసే ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టాలి. అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడుతుంది.

## సీఎం చంద్రబాబుకు థాంక్స్ చెప్పిన రజనీకాంత్

**మొదటిపేజీ తరువాయి -** కలిగిన చిత్రాలను ప్రజలకు అత్యంత చేరువ చేయడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. "సూపర్ స్టార్ రజనీకాంత్ గారికి 50 అద్భుత సినీ సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆయనే కాదు, ఆయన సినిమాలు కూడా సమాజంపై ప్రభావం చూపించాయి. ఆయన్ని చూసి లక్షల మంది స్ఫూర్తి పొందారు" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇక, తనకు విషెస్ చెబుతూ చంద్రబాబు చేసిన ట్వీట్‌పై రజనీ స్పందించారు. మీ మాటలు నా మనసును తాకాయి, మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు ధన్యవాదాలు అంటూ సూపర్ స్టార్ రిప్లై ఇచ్చారు. "గౌరవనీయ చంద్రబాబు నాయుడు గారు, మీ మాటలు నా మనసును తాకాయి. నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి. మీ ప్రేమ, మద్దతులతో నేను ఇంకా బాగా పని చేయాలన్న ఉత్సాహంతో ఉన్నాను. మీ సందేశానికి హృదయపూర్వక ధన్యవాదాలు " అని రజనీ ట్వీట్ చేశారు. అటు, ప్రధాని మోదీ కూడా సినిమా పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న రజనీకాంత్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "రజనీకాంత్ ప్రయాణం అత్యంత ప్రభావవంతమైంది. ఆయనే కాకుండా, ఆయన పోషించిన పాత్రలు కూడా కోట్లాది ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి. ఇటువంటి చరిత్రాత్మక సినీ జీవితం, ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన రజినీకాంత్‌కి శుభాకాంక్షలు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. దీంతో తనకు విషెస్ చెప్పిన మోదీకి కూడా రజనీకాంత్ థాంక్స్ చెప్పారు.

## పాక్ ఉగ్రవాదులతో ధర్మవరం వాసికి సంబంధం



**మొదటిపేజీ తరువాయి -** శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో శుక్రవారం కలకలం చోటుచేసుకుంది. మార్కెట్ వీధిలోని ఓ టీస్టాల్‌లో పనిచేస్తున్న నూర్ మహమ్మద్‌ను ఇంటెలిజెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నూర్ మహమ్మద్ పాకిస్థాన్ ఉగ్రవాదులతో చాటింగ్ చేస్తున్నట్లు గుర్తించిన ఐబీ అధికారులు.. స్థానిక పోలీసులతో కలిసి ధర్మవరంలో తనిఖీలు చేపట్టారు. కోట కాలనీలో నూర్ మహమ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఐబీ అధికారులు అతడి నివాసంలో తనిఖీలు చేసి పలు అనుమానిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అతనిని అధికారులు ప్రశ్నిస్తున్నారు. నూర్ మహమ్మద్ తరచూ పాకి స్థాన్ కు ఫోన్లు చేస్తున్నాడని, అక్కడి ఉగ్రవాదులతో చాటింగ్ చేస్తున్నాడని అధికారవర్గాల సమాచారం.

# ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు నమ్మకానికి నిదర్శనం



**మొదటిపేజీ తరువాయి -** ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎక్స్ లో చేసిన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక. ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం. స్త్రీ శక్తి ద్వారా ఏపీ ప్రభుత్వం మహిళల సాధికారితకు పట్టంకట్టింది. సోదరసోదరీమణులారా...ఈ ప్రయాణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. మీ ఫ్రీ బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి ఈ ప్రపంచానికి సాధికారిత అంటే ఎలా ఉంటుందో చూపించండి అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.162 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.1,942 కోట్లు ఖర్చు చేస్తోంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని బస్సుల్లో మహిళలు ఎక్కడికైనా, ఎంతదూరమైనా రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించవచ్చు. ప్రస్తుతం ఏపీఎస్‌ఆర్టీసీ 11,449 బస్సులను నడుపుతుండగా, వాటిలో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అంటే సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది.

## భారత్‌కు వ్యోమగామి శుభాన్షు శుక్లా



**మొదటిపేజీ తరువాయి -** మిషన్‌లో భాగంగా శుభాన్షు బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. ఈ మిషన్‌కు చీఫ్ పైలట్‌గా వ్యవహరించిన ఆయన, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు ఉన్నారు. ఈ సమయంలో 60కి పైగా కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలలో పాలుపంచుకుని, జులై 15న సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. ఈ యాత్రతో శుభాన్షు శుక్లా అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నారు. 41 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. 1984లో రాకేశ్ శర్మ సోవియట్ యూనియన్ మిషన్‌లో భాగంగా రోదసిలోకి వెళ్లారు. అంతేకాకుండా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన తొలి భారతీయుడిగా కూడా శుభాన్షు నిలవడం విశేషం.

## మరో అల్పపీడనం
## రెండు అల్పపీడనాలతో విస్తారంగా వర్షాలు




**మొదటిపేజీ తరువాయి -** రాయలసీమ ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున, మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితులపై మాట్లాడుతూ, ఉత్తర కోస్తాలోని అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు ఉంటాయని వివరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన

# భారత పర్యటనకు రానున్న చైనా విదేశాంగ మంత్రి



**మొదటిపేజీ తరువాయి -** భారత్-చైనా మధ్య సరిహద్దు వివాద పరిష్కార దిశగా మరో కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ వచ్చే వారం భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన పర్యటన ఉంటుందని, ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ప్రత్యేక ప్రతినిధుల (ఎస్ఆర్) స్థాయిలో 24వ విడత చర్చలు జరుగుతాయని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా వాంగ్ యీ, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమై సరిహద్దు సమస్యపై ప్రధానంగా చర్చిస్తారు. అనంతరం, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఉన్నతస్థాయి సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. గత కొంతకాలంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో తూర్పు లడఖ్‌లోని డెమ్చోక్, డెప్సాంగ్ ప్రాంతాల నుంచి సైనికుల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో ఉద్రిక్తతలు సద్దుమణిగాయి. సంబంధాల పునరుద్ధరణలో భాగంగా గత డిసెంబరులో అజిత్ దోవల్ చైనాలో పర్యటించి వాంగ్ యీతో చర్చలు జరిపారు. ఆ తర్వాత భారత్ చైనా పౌరులకు పర్యాటక వీసాలను కూడా తిరిగి ప్రారంభించింది. ఈ పరిణామాల మధ్య, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలాఖరులో చైనాలో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సుకు ఆయన హాజరుకావొచ్చని తెలుస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ పర్యటన ఖరారైతే, 2018 తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి అవుతుంది.

# భారీ వర్షాలు.. అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు




**మొదటిపేజీ తరువాయి -** కొన్ని రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమే అయ్యాయి. ప్రత్యేకంగా కొన్ని జిల్లాల్లో మోస్తారు, భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులు జలకళతో నిండిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, ములుగు వంటి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ప్రధానంగా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌లతోపాటు కూడా ఆయన చర్చించారు. బృందాలుగా మోహరించాలని ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి, విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా తెలంగాణలోని 15 జిల్లాలలో వాగులు వంకలు భారీ వర్షాలకు పొంగి పొర్లే అవకాశం ఉంది. రహదారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని వెంటనే ఎలాంటి అపాయం జరగకుండా ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. దీంతోపాటు నీటి విడుదలపై ముందుగానే నీటిమట్టం ఎప్పటికీ అప్పుడు పరిశీలించాలని క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ జబ్బులు, విష జ్వరాలు పెరుగుతున్నాయి. ప్రజలను అప్రమత్తం చేయాలి. దోమలు, నీటి నిల్వ ఉండకుండా సూచించాలి. క్రిమి కీటకాల వల్ల ఆ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పారిశుద్ధ సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఇక జీహెచ్ఎంసి పరిధిలో ఎస్డిఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బందితోపాటు హైడ్రా తక్షణమే సహాయక చర్యల అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ తగినంత మందులు కూడా అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే పలుచోట్ల అవసరం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇక మరోవైపు గోదావరి నదిలో వరద ఉధృతి బాగా పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు కూడా వేటకు వెళ్ళకూడదు అని ఇరిగేషన్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రధానంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు అలర్ట్ చేశారు.

# కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు




**మొదటిపేజీ తరువాయి -** తీసుకుని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో కోవర్టుల వ్యూహం కొత్తేమీ కాదని, ప్రతి పార్టీలోనూ ఒకరిద్దరు ఇలాంటి వారు ఉండటం సర్వసాధారణమని జగ్గారెడ్డి అన్నారు. అయితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోనే బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారు ఉన్నారని ఆయన బాంబు పేల్చడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు పార్టీలో అంతర్గతంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జగ్గారెడ్డి వ్యాఖ్యల వెనుక నిర్దిష్ట లక్ష్యం ఉందనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే ఆయన ఈ ఆరోపణలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ పనితీరును లక్ష్యంగా చేసుకుని బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను అడ్డుకునేందుకే జగ్గారెడ్డి ఈ విధంగా స్పందించి ఉంటారని తెలుస్తోంది.

# పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?




**మొదటిపేజీ తరువాయి -** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర?త్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 - 08 - 2025

# ఉత్తమ ఉద్యోగి సీతారాం..

## మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా లో పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు స్వీకరించిన సీతారాం నిరంతరం తమ విధి నిర్వహణలో భాగంగా కష్టపడిన తీరుకు తగు ప్రతిఫలం అందినందు కు కొత్తగూడ మండలం ఓటాయి రేనియా తండా లో గిరిజనులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు సీతారాం కి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సీతక్క కు సీతారాం కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.


# పుట్టినరోజుకు యూరియా బస్తా బహుమతి.....

## – శాత్రాజుపల్లి రైతుల వినూత్న బహుమతి



**వేములవాడ,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన రైతు మారు కిషన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన స్నేహితులు ఇచ్చిన బహుమతి ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దేశంలో ప్రస్తుతం యూరియా కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, కిషన్ రెడ్డి స్నేహితులు ఆయనకు ఒక యూరియా బస్తాను పుట్టినరోజు బహుమతిగా ఇచ్చారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం యూరియాకు డిమాండ్ పెరిగింది. పొలాలకు ఎరువుల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నా, వారికి కేవలం ఒకే యూరియా బస్తాను ఇస్తున్నారు. ఈ పరిస్థితిపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ, మారు కిషన్ రెడ్డి స్నేహితులు ఇలా యూరియా బస్తాను బహుమతిగా ఇచ్చి వినూత్నంగా స్పందించారు.

# రాజన్న గుడి ముందు కొనసాగుతున్న మట్టి శిథిలాల తొలగింపు పనులు....



**వేములవాడ,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం వేములవాడలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి.శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రభుత్వం రూ.47 కోట్లు మంజూరు చేసి, ఆలయం ఎదుటి రోడ్డును 80 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.ఇప్పటికే 254 ఇళ్లు,దుకాణాలు తొలగించగా మట్టివ్యర్థాల తొలగింపుకు రూ.22 లక్షలు కేటాయించింది. ఈ పనుల నిమిత్తం 45.5 శాతం తక్కువ ధరకు టెండర్ దక్కించుకున్న హైదరాబాద్‌కు చెందిన సంస్థ, మట్టి వ్యర్థాల తొలగింపు పనులను ముమ్మరంగా ప్రారంభించింది. ఇక వారం రోజుల్లో వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు గడువు విధించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తును మోహరించారు. అంతిమంగా భక్తులకు మరింత సౌకర్యంగా మారనున్న ఈ విస్తరణ పనులు, వేములవాడ అభివృద్ధికి మరింత దోహదపడనున్నాయని అధికారులు అంటున్నారు.

# ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకుని మోసం.....

## – నిందితుడి అరెస్టు,రిమాండ్ కు తరలింపు



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకుని, ప్రభుత్వ పథకాల ద్వారా డబ్బులు పొందిన కేసులో సిరిసిల్ల పట్టణానికి చెందిన మేడుదుల మొండయ్యను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.కృష్ణ ఈ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ మాట్లాడుతూ సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్ద బోనాల శివారులో ఉన్న సర్వే నం. 155లోని 2 ఎకరాల భూమిని గతంలో రెవెన్యూ సిబ్బందిగా (వీఆర్ఏ) పనిచేసి, ప్రస్తుతం నీటిపారుదల శాఖలో లష్కర్‌గా పనిచేస్తున్న మేడుదుల మొండయ్య అక్రమంగా పట్టా చేసుకున్నాడు. అధికారులను తప్పుదోవ పట్టించి, ఆన్‌లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసుకుని పట్టాదారు పాస్‌బుక్‌ను పొందాడు. దీంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణలో భాగంగా ఈ భూమికి సంబంధించి అతడికి పరిహారం కూడా లభించింది.అయితే,ఈ భూమి వాస్తవానికి ఒక మహిళకు చెందింది.ఆమె ఈ విషయంపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సిరిసిల్ల తహసిల్దార్ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేడుదుల మొండయ్యను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

# సంకల్ప్ వ్యాలీ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి జయంతి



**ముధోల్:ఆగష్టు 16:తెలంగాణ సేన న్యూస్. :** మండల కేంద్రమైన ముధోల్ లోని సంకల్ప్ వ్యాలి స్కూల్ లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు గోపిక, కృష్ణుని అలంకరణలతో ఆకట్టుకున్నారు. ఉట్టి వేడుకల్లో ఆనందోత్సవాలను ప్రదర్శించి ఉట్టిని కొట్టారు. కృష్ణాష్టమి వేడుకలు శ్రీకృష్ణుని తల్లి ప్రేమకు, ప్రేమ, ఆప్యాయతకు ప్రతిబింబమని డైరెక్టర్ శేషరావు, ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇద్దరు విద్యార్థులపై కేసు నమోదు

**ముధోల్,16ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా లలో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులపైన కేసు నమోదైనట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ శనివారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం మైక్ కోసం ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు పరస్పర దాడులు చేసుకున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులకు గొడవ విషయం తెలియడంతో పాఠశాలకు చేరుకు న్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఇద్దరు విద్యార్థులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు

# చైన్ స్నాచింగ్ కేసును చేదించిన లోకేశ్వరం పోలీసులు




**లోకేశ్వరం,:ఆగష్టు 16:తెలంగాణ సేన న్యూస్. :** మహిళ మెడలో నుండి మాయమాటలు చెప్పి చైన్ స్నాచింగ్ దొంగలించిన వ్యక్తిని లోకేశ్వరం పోలీసులు 24 గంటల్లోనే పట్టుకొనికేసును చేదించినట్లు ఏఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శనివారం బైంసా పట్టణంలోని ఏ ఎస్ పి కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14వ తేదీన వాస్తపూర్ గ్రామానికి చెందిన మేకల యమున అనే మహిళ అబ్దుల్లాపూర్ రోడ్డు పక్కన పశువులను మేపుతూ ఒంటరిగా కనిపించింది. దీంతో ద్విచక్ర వాహనంపై వచ్చి మాయ మాటలు చెప్పి చైన్ స్నాచింగ్ దొంగలించి పరారయ్యాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చైన్ దొంగలిచ్చిన వ్యక్తి సిసి కెమెరాలను రికార్డు కావడంతో సిసి ఫుటేజ్ లో ఆధారంగా పరిశీలించగా ముధోల్ మండలంలోని అష్ట గ్రామానికి చెందిన పెప్పెర విజయ్ అనే వ్యక్తి దొంగలించినట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్పి తెలిపారు. నిందితుని వద్ద రెండు తులాల బంగారం పుస్తెలతాడు, ద్విచక్రవాహనం ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. 24 గంటల్లోనే కేసును చాకచక్యంగా చేదించిన ఎస్సై అశోక్, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సాయి ప్రశాంత్, లక్ష్మణ్ లను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్ లు అభినందించారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.....

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ రూరల్,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శివరాం గ్రామైక్య సంఘం, చందుర్తి మండల కేంద్రంలో శ్రీ తులసి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాలను ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు మేలు చేసే ప్రభుత్వమని, గతంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మరియు నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ లు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు.గత ప్రభుత్వ అసమర్థత కారణంగా కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని, ఒకవేళ వారు రేషన్ కార్డులు పంపిణీ చేసి ఉంటే ప్రస్తుతం 2 లక్షల పైబడి ఉన్న వారికి కూడా రుణమాఫీ అయ్యేదని అన్నారు.ఎరువుల సరఫరాపై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన ఎరువుల కోటాను సరిగా పంపడం లేదని ఆరోపించారు. దీనివల్ల యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కి బాత్‌లో ఎకరానికి 1 బస్తా మాత్రమే వాడాలని చెప్పారని, కానీ కింది స్థాయి నాయకులు మాత్రం ఎరువులు ఎక్కడ అని అడుగుతున్నారని విమర్శించారు. అయితే, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూస్తోందని హామీ ఇచ్చారు.రైతులను అడ్డుపెట్టుకొని వ్యక్తిగత మైలేజ్ కోసం రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. గతంలో వడగళ్ల వర్షానికి పంట నష్టం జరిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కానీ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, వారి ప్రయోజనాల కోసం ఇప్పటికే 1 లక్ష నిధులు ఖర్చు చేసిందని వెల్లడించారు. భవిష్యత్తులోనూ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు.....

## – 24/7 అందుబాటులో వివిధ శాఖల అధికారులు
## – వరద,వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## – అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, కంట్రోల్ రూమ్ వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240
## – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ నెల 16 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.....

## – ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు
## – భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించాలి
## – జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) : 24/7 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ అందుబాటులో, విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్ 100 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతమని, భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని,భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయాడం జరిగిందని జిల్లా ఎస్పీ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పోలీసు యంత్రాంగం,డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని, పోలీస్ వారి సూచనలను పాటిస్తూ సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు ఎవరు వెళ్ళరాదు. జలాశయాలు, చెరువులు,వాగుల,ప్రాజెక్టు ల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద,శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%ఓ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారికేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# దొంగతనం జరిగిన 24 గంటల లోపే ముగ్గురు దొంగల అరెస్టు, రిమాండ్ కి తరలింపు.....

## – సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ




**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** స్థానిక బస్టాండ్‌లో ఓ మహిళ బ్యాగ్‌లో నుంచి 14 తులాల బంగారు నగలను దొంగిలించిన ముగ్గురు దొంగలను పోలీసులు 24 గంటల్లోనే అరెస్టు చేశారు. వారి నుంచి దొంగిలించబడిన బంగారాన్ని, ఐదు స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు పంపారు. ఈ వివరాలను సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.ఆగష్టు 13న నిర్మల్ నివాసి పడాల స్రవంతి పెళ్లికి హాజరై తిరిగి వెళ్తుండగా, పాత బస్టాండ్ వద్ద బస్సు ఎక్కే సమయంలో ఆమె హ్యాండ్‌బ్యాగ్‌లోని బంగారు ఆభరణాలు ఉన్న ప్లాస్టిక్ బాక్స్ కనిపించకుండా పోయింది. ఇందులో సుమారు 14 తులాల బంగారం ఉందని ఆమె మరుసటి రోజు ఆగష్టు 14 న పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి, మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులు వల్లాపు ఆంజనేయులు (ఎ1), సంకంబ్లె రాజేశ్వరి (ఎ2), డొక్క బాలవ్వ (ఎ3) లను సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను గుర్తించారు. పట్టుబడిన నిందితులు గత కొన్ని నెలలుగా రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఇలాంటి చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును వేగంగా పరిష్కరించిన పోలీస్ సిబ్బందిని ఇన్స్పెక్టర్ కృష్ణ అభినందించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు తెలిపారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మీ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు ఇంటికి తాళం వేసి వెళ్తున్నట్లయితే, ఆ విషయాన్ని తప్పనిసరిగా పోలీసులకు తెలియజేయాలని, నేరాలను అరికట్టేందుకు ప్రతి ఇంటికి సీసీటీవీ కెమెరాలు, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

## – 24/7 అందుబాటులో వివిధ శాఖల అధికారులు
## – వరద,వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## – అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, కంట్రోల్ రూమ్ వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240
## – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ నెల 16 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 - 08 - 2025

# హన్మకొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లా జాతీయ మానవ హ క్కుల సమాఖ్య ఎన్జీవో అవగాహన సదస్సు

## జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు




**హనుమకొండ తెలంగాణ సేన : జాతీయ** మానవ హక్కుల సమాఖ్య ఉమ్మడి వరంగల్ జిల్లా అవగాహన సదస్సు హన్మకొండ జిల్లా అధ్యక్షులు పద్మ మహిపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి అయిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నెలకొన్న అవినీతిపైన విద్య, వైద్యం, పర్యావరణంతో పాటు భూ సమస్యలు, శిశు హత్యలు, మహిళా సంక్షేమం, సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న అసౌకర్యాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులు లేక పోవడం ప్రభుత్వ కార్యాలయంలో విచ్చలవిడిగా జరుగుతున్న లంచాలు, భ్రూణ హత్యలు, గుర్తింపు లేని ఆసుపత్రుల ద్వారా ఐవీ ఎఫ్ అద్దె గర్భిణి మోసాలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందకపోవడంతో పాటు అనేక విషయాల పైన ఎలాంటి ఆధారాలు లేనటువంటి బడుగు బలహీనులకు ఎలాంటి ఆధారం లేనటువంటి వారికి వచ్చిన సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు మండలాలు గ్రామాల వారీగా మా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సంస్థల ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుపుకొనుటకు కార్యాచరణ తీసుకోవడం జరిగిందని చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు అన్నారు. మా కమిటీ సభ్యులు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేస్తూ మంచి అవినీతి రహిత సమాజాన్ని ఏర్పరచడానికి ఎన్ హెచ్ ఆర్ సి కార్యకర్తలు నిరంతరం పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు బాబు యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు, స్టేట్ మహిళా వైస్ చైర్మన్ సౌమ్యశ్రీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గనాల రాజేశ్వరరావు, వరంగల్ వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, సూర్య తులసి, సిరికొండ కవిత, తూముల సులోచన, బండి విజయ, తౌటం రవీందర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదికగా పారిశుద్ధ్య పనులు

## ముధోల్ ఈవో అన్వర్ అలీ







**ముధోల్, ఆగస్టు16:తెలంగాణ సేన న్యూస్. :** ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని ప్రధాన రహదారులు చిత్తడిగా మారాయని ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ముధోల్ గ్రామపంచాయతీ ఈఓ అన్వర్ అలీ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రధాన రహదారులపై ఏర్పడ్డ గుంతల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించే పనులను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురవడం వల్ల రోడ్లపై అక్కడక్కడ ఏర్పడ్డ గుంతల్లో వర్షపు నీళ్ళు చేరి ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉదయం నుండి పారిశుద్ధ్య కార్మికులతో గుంతల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు సైతం తమ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తనవంతుగా పాటుపడతానని అన్నారు. గ్రామంలో ఇప్పటికే పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టామని తెలిపారు. ప్రతిరోజు ఇంటింటికి చెత్త బండిలో చెత్తను సేకరిస్తున్నామని తిరుగుతూవివరించారు. ప్రజలు సైతం తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.

# ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న నర్సింగ్ ఆఫీసర్



**ముధోల్,ఆగస్టు16:తెలంగాణ సేన న్యూస్.** : ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్న సాయి చరణ్ ను 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, తెలంగాణ ఫైనాన్షియల్ చైర్మన్ రాజయ్య , జిల్లా ఎస్పీ జానకి షర్మిల, చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రమును శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సొంత ఊర్లోనే పోస్టింగ్ తీసుకొని సేవలందించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని నర్సింగ్ ఆఫీసర్ సాయి చరణ్ తెలిపారు.

# ఘనంగా శిశుమందిర్ లో కృష్ణాష్టమి వేడుకలు




**ముధోల్,16ఆగస్టు(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని సరస్వతి మందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు యశోద, బలరాముడు గోపికల వేషధారణలో విద్యార్థులు ముస్తాబుగా తయారై కృష్ణాష్టమి జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణ భగవానుడని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని కొట్టారు. కృష్ణం వందే జగద్గురు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైళ్లను పొడిగించాలని ఆదిలాబాద్ ఎంపీ నాగేశ్ కు వినతి



**ముధోల్:ఆగస్టు 16:తెలంగాణ సేన న్యూస్.:** బాసర రైల్వే స్టేషన్కు వచ్చే రైళ్లను పొడిగించాలని కోరుతూ ముధోల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్ శనివారం ఎంపీ నగేష్ను కలిశారు. నిజామాబాద్ నుంచి ధర్మబాద్-మన్మాడ్ వెళ్లే మరాఠ్వాడ ఎక్స్ప్రెస్, నాందేడ్-పూణే వెళ్లే పన్వేల్ ఎక్స్ప్రెస్ను నడపాలని, నిజామాబాద్-పండరీపూర్ రైలును ప్రతిరోజు నడపాలని కోరారు. ఈ సమస్యను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.అయన వెంట మాజీ సర్పంచ్ రాంచందర్, శ్యామ్ రావు, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.ద

# సాయిబాబా మందిరం వద్ద కృష్ణాష్టమి వేడుకలు



**బన్సీలాల్ పేట్, ఆగస్టు 16 :** బోయిగూడలోని రైల్వే బ్రిడ్జి పక్కన ఉన్న సాయిబాబా మందిరం వద్ద శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మంచాల గోపి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు యువ నాయకుడు మర్రి పురూరవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కృష్ణుని విగ్రహానికి పూజలు చేసిన అనంతరం భక్తులకు పండ్లు పంచిపెట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బి మహేష్, కార్యదర్శి కరుణాకర్ పాండు, కోశాధికారి నారాయణ, సభ్యులు రాజకుమార్, గణేష్ సైదులు, స్థానిక నాయకులు సత్యనారాయణ, కుమార్, కిరీట, రెడ్డి, నరేష్, వికాస్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.....

- ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు
- భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్



**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 16 (తెలంగాణ సేన) :** 24/7 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ అందుబాటులో, విపత్కర సమయాల్లో సహాయం కోసం దయల్ 100 కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతమని, భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని,భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయాడం జరిగిందని జిల్లా ఎస్పీ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పోలీసు యంత్రాంగం,డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని, పోలీస్ వారి సూచనలను పాటిస్తూ సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు ఎవరు వెళ్ళరాదు. జలాశయాలు, చెరువులు, వాగుల,( ప్రాజెక్టు ల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# రాబోయే రెండు రోజులు జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సిద్ధాపూర్ వాగు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్





**నిర్మల్:ఆగష్టు 16:తెలంగాణ సేన న్యూస్.:** జిల్లాలో నిన్న రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ నిర్మల్ పట్టణ సమీపంలోని సిద్దాపూర్ వాగును సందర్శించి అక్కడున్న పరిస్థితిని సమీక్షించారు. రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నిర్మల్ రూరల్ ప్రాంతంలోని కౌట్ల (కె) గ్రామంలో 10 పురాతన ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని అక్కడున్న పోలీసు అధికారులు,ఎస్పీ దృష్టి కి తీసుకువచ్చారు, వెంటనే జిల్లా ఎస్పీ గారు,వారిని ఆ ఇండ్లల్లో నుండి ఖాళీ చేయించి,అక్కడి నుండి ప్రజలను గ్రామపంచాయతీకి తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు.అలాగే స్వర్ణ, కడెం ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచారు. వర్షాల కారణంగా జిల్లా ప్రజలకు ఎస్పీ తగు సూచనలు చేశారు: జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించగలరు.

1) వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.

2) ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.

3) ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు.

4) శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టి గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.

5) రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యుజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు.

6) వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.

7) చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

8) వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు

కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.

కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. అని సూచించారు. ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, పట్టణ ఎస్ ఐ సంజీవ్, గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్ఐ లింబాద్రి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఉద్యోగుల గొంతుక ఎక్కడ?

## కనిపించని ఎమ్మెల్సీలపై నిరుద్యోగుల ఆగ్రహం!



నిర్మల్:ఆగష్టు 16:తెలంగాణ సేన న్యూస్.: తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ వర్గాల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుతాయని, తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా 317 జీవో రద్దు, కొత్త పీఆర్సీ అమలు, పెండింగ్లో ఉన్న డీఏ బకాయిల చెల్లింపు, మరియు సీపీఎస్ రద్దు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారాయి. అయితే, ఈ హామీల అమలులో జరుగుతున్న జాప్యం, అలాగే ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్సీల నిర్లక్ష్యంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఉద్యోగుల సమస్యలు హామీలు-వాస్తవాలు**

ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన జీవో 317పై కొత్త ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వేరే జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను వారి సొంత జిల్లాలకు పంపించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఈ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో స్పష్టత లేదు. అదేవిధంగా, ఉద్యోగుల జీతాల సవరణకు సంబంధించి కొత్త పీఆర్సీని అమలు చేస్తామని, అది ఉద్యోగులందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులకు ఊరటనిచ్చేలా గత ప్రభుత్వం నుంచి పెండింగ్లో ఉన్న ఐదు డీఏ బకాయిలను కూడా త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న సీపీఎస్ రద్దు అనేది ఎన్నికల ఏజెండాలో ప్రధాన అంశంగా మారింది. అయితే, దాని అమలుపై ఇంకా స్పష్టమైన ప్రకటన వెలువడలేదు. ఈ ఆర్థిక హామీలు ఉద్యోగ వర్గాలకు అత్యంత ముఖ్యమైనవి అయినప్పటికీ, వాటి అమలులో జాప్యం నిరాశను కలిగిస్తోంది.

విద్యారంగ ఉద్యోగుల ఆశలు.%ౌ% పరిష్కారం ఎప్పుడు?

ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. అలాగే, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఐటీడీఏ సీఆర్టీల రెగ్యులరైజేషన్, మరియు కేజీబీవీ (%ఖ+దీం%) ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు వంటి హామీల కోసం వారు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం విద్యారంగంలో మౌలిక వసతులు కల్పించి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని ప్రకటించింది. అలాగే, చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సర్వీస్ రూల్స్ సాధించి, అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ హామీలు కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యరూపం దాల్చాల్సిన అవసరం ఉంది.

**నిరుద్యోగుల ఆగ్రహం.. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూపులు**

నిరుద్యోగ సమస్యల పరిష్కారం ఈ ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారింది. సుదీర్ఘకాలంగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం, పరీక్షల నిర్వహణలో జాప్యం, ప్రశ్నపత్రాల లీకేజీ వంటి సమస్యల వల్ల నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రూప్-1, గ్రూప్-2 వంటి పరీక్షలు నిర్వహించినప్పటికీ, భర్తీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. అంతేకాకుండా, కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు వస్తాయోనని లక్షలాది మంది యువత ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎంత వేగంగా స్పందిస్తుందనేది యువత భవిష్యత్తుకు కీలకంగా మారింది.

**కనిపించని ఎమ్మెల్సీలు... హామీల అమలులో వారి పాత్ర ఏమిటి?**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి, పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుంది. కానీ, గ్రాడ్యుయేట్, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మల్కా కొమరయ్య, అంజిరెడ్డిలు ఎన్నికల తర్వాత కనబడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ నిధులను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే, నిధులు వినియోగంలో వారి క్రియాశీలక పాత్ర ఎంతవరకు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ వర్గాల తరపున గట్టిగా గళం వినిపించాల్సిన ఎమ్మెల్సీలు కనిపించకపోవడంపై ఆయా వర్గాల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.



ఆశల మధ్య అనిశ్చితి.. ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లు

ఈ హామీలన్నీ వాస్తవ రూపంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ వర్గాలకు గొప్ప ఉపశమనం లభిస్తుంది. అయితే, ఆచరణలో ఇవి ఎంతవరకు సాధ్యమవుతాయో వేచి చూడాలి. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, వాటిని అమలు చేసే విధానంపైనే ఈ వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈ ప్రభుత్వానికి ఈ సమస్యలను పరిష్కరించడంలో ఉన్న సవాళ్లు కూడా చాలానే ఉన్నాయి. ఆర్థికపరమైన కష్టాలు, ఇప్పటికే ఉన్న అప్పులు, హామీలన్నిటినీ ఒకేసారి నెరవేర్చడం వంటి అంశాలు ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా నిలుస్తున్నాయి. అన్నింటినీ సమన్వయం చేస్తూ, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల ఆశలను ఏ విధంగా ప్రభుత్వం నెరవేరుస్తుందనేది రాబోయే రోజుల్లో తేటతెల్లమవుతుంది. కేవలం హామీలు ఇవ్వడం కాదు, వాటిని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయడం ద్వారానే ప్రభుత్వానికి ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. హామీల అమలులో జాప్యం జరిగే కొద్దీ ఉద్యోగులు, నిరుద్యోగులు నిరాశకు లోనవుతున్నారు. కొన్ని సందర్భాల్లో నిరసనలకు కూడా దిగుతున్నారు. పారదర్శకంగా ప్రక్రియలు చేపట్టి, ఉద్యోగ భర్తీ, బదిలీల వంటి అంశాలను వేగవంతం చేస్తేనే యువత, ఉద్యోగ వర్గాల నమ్మకాన్ని ప్రభుత్వం తిరిగి పొందగలుగుతుంది. లేకపోతే, ఎన్ని హామీలు ఇచ్చినా, వాటిపై విశ్వాసం సన్నగిల్లుతుంది.

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్**
**విశ్లేషణ 9848559863**



# స్వర్ణ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్.





## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**నిర్మల్:ఆగష్టు 16:తెలంగాణ సేన న్యూస్.**:సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫ్లో-అవుట్ఫ్లో పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి. జిల్లాతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ ప్రాజెక్టుతో పాటు గడ్డనవాగు, కడెం ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు చేరుతోందని కలెక్టర్ వెల్లడించారు. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారని వివరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పశువుల కాపరులు, రైతులు, చేపలు పట్టే మత్స్యకారులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరించారు. ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ను సంప్రదించాలి. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9100577132 సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మలక్ చించోలి, వంజర్ గ్రామాల వాగు ప్రవాహాలను పరిశీలించి అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 70 మంది బిల్డర్లు.. 300 ప్రాజెక్టులు

**హైదరాబాద్ వేదికగా క్రెడాయ్ ప్రాపర్టీ షో**

**బ్రాండ్ హైదరాబాద్ లక్ష్యంగా నగరంలో రియల్టీ ప్రదర్శన**

హైదరాబాద్ వేదికగా మూడ్రోజుల ప్రాపర్టీ షో శుక్రవారం ప్రారంభమైంది. క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో జరుగుతున్న ఈ ప్రదర్శనలో 70కి పైగా నిర్మాణ, బ్యాంకింగ్ సంస్థలు 300 రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ఆవిష్కరించాయి. హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ వేదికగా మూడ్రోజుల ప్రాపర్టీ షో శుక్రవారం ప్రారంభమైంది. క్రెడాయ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో జరుగుతున్న ఈ ప్రదర్శనలో 70కి పైగా నిర్మాణ, బ్యాంకింగ్ సంస్థలు 300 రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ఆవిష్కరించాయి. 'ఎంపిక మీదే' అంశంతో హైదరాబాద్ కేంద్రంగా కొనుగోలుదారులను ఆకర్షించేందుకు క్రెడాయ్ హైదరాబాద్ ఈ ప్రాపర్టీ షోను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎన్ జైదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మోడల్ థీమ్‌తో నగరాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ సహకారం కీలకమని అన్నారు.సమగ్ర క్రీడా విధానం, మౌలిక వసతుల విస్తరణ, రియల్ ఎస్టేట్ జోన్ల అభివృద్ధి నగర రియల్టీ రంగానికి కలిసివస్తాయని



చెప్పారు. 2024లో లక్ష కోట్ల రూపాయల విలువైన గృహ విక్రయాలు జరిగాయని తెలిపారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి క్రాంతికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. జల వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కుర్రా శ్రీనాథ్, కో కన్వీనర్ అరవింద్‌రావు, క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ జీ రాంరెడ్డి, క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్ అగర్వాల్, కే అనిల్‌రెడ్డి,రవిప్రసాద్,సం జయ్ కుమార్,రాజశేఖర్‌రెడ్డిపాల్గొన్నా రు .సందడి షురూ..కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా ఉండే స్థిరాస్తులను ఎంపిక చేసుకునేలా క్రెడాయ్ హైదరాబాద్ రియల్టీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆదివారంవరకు కొన సాగే ఈ ప్రదర్శనలో ఒకే వేదిక ద్వారా కమర్షియల్, రెసిడెన్షియల్, విల్లా, ఓపెన్ ప్లాట్లతోపాటు పర్యావరణహితమైన గృహాలను ఎంపిక చేసుకునేలా ప్రాజెక్టులను నిర్మాణ సంస్థలు ప్రదర్శించాయి. నగరం నలువైపులా విస్తరించి ఉన్న 300కు పైగా ఉన్న ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ రియల్టీ ప్రదర్శన ఉంటుందని, కొత్తగా సొంతింటి కోసం వెదుకుతున్నవారికి ఈ ప్రాపర్టీ షో సరైన వేదిక అని క్రెడాయ్ హైదరాబాద్ వర్గాలు వెల్లడించాయి.

# మీరు గెలిస్తే ఒక న్యాయం.. ఓడితే మరో న్యాయమా? వైసీపీపై పవన్ కల్యాణ్ ఫైర్



గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2019 నుంచి 2024 వరకు బ్రిటీష్ పాలన మాదిరిగా సాగిందని విమర్శించారు.గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2019 నుంచి 2024 వరకు బ్రిటీష్ పాలన మాదిరిగా సాగిందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులస్ఫూర్తితోపాలనకొన సాగిస్తు న్నామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో తన సతీమణితో కలిసి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు బలంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, సుస్థిర పాలన కూటమి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గత ప్రభుత్వం చీకటి రోజులను స్వత తెలిపారు. దేశంలో అంతర్గత సుస్థిరత దెబ్బతీసేవారిపై ఓ కన్నసి ఉంచాలని పిలుపునిచ్చారు. విదేశీ శక్తుల ఎజెండాను మోస్తున్న వారిపట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. అంతర్గత శత్రువులను ఓ కంట కనిపెట్టాలని సూచించారు.ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో గొంతెత్తితో దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా స్వేచ్ఛగా ఉన్నారని చెప్పారు. పోర్టు ప్రాంతం, తీర ప్రాంతాల్లో గస్తీని బలంగా ఉంచుతామని పేర్కొన్నారు.కాకినాడలో డీజిల్ అక్రమ రవాణా జరుగుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. బియ్యం, డీజిల్ అని వదిలేస్తే తీర ప్రాంతం నుంచి మారణాయుధాలు, బాంబులు తీసుకొస్తారని హెచ్చరించారు. అందుకే తీర ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# నేడు 9 జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆరెంజ్?



అలెర్ట్ జారీ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడేఅవకాశంఉందనిహెచ్చరించి ంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీచేసింది. జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, మహబూబాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాలల్లో అత్యంత భారీ వర్షాలుకురుస్తాయని ఆదిలాబాద్, కామారెడ్డి, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మెదక్, సంగారెడ్డి, సిరిసిల్ల, హనుమకొండ, పెద్దపల్లి, వరంగల్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈదురుగాలు, ఉరుములు, మెరుపులతోకూడినవానపడేఅవకాశంఉందనివెల్లడించిం ది.ఈ నేపథ్యంలోప్రజలుఅప్రమత్తంగా ఉండాలని సూచించింది.కాగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోమోస్తరునుంచి భారీ వర్షంకురిసింది. మంచి టర్ల వర్షంపాతంనమో దయింది. ఆదిలాబాద్‌జిల్లానేర డిగొ ండలో6.5సెం.మీ., ఆసి ఫాబాద్ జిల్లా కౌటాలలో 5.45 సెం.మీ వర్షపాతం నమోదయింది. అదేవిధంగా సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలుజలమ యమ య్యాయి. పొలాలు నీటమునిగాయి. అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 14.7 సెం.మీ., నల్లవల్లి 9.7, చౌటకుర్ 9, అమీన్‌పూర్ 8.1, ఝురాసంగం 7.4, మెదక్ జిల్లా శివంపేటలో 12.8 సెం.మీ. వర్షతానం నమోదయింది.

# ఎట్టకేలకు ఇంజినీర్లకు వేతనాలు.. ఆర్థికశాఖ కొర్రీలతో 8 నెలలుగా నిలిపివేత

**ఇటీవల 'నమస్తే'లో కథనం సర్కారులో కదలిక..**

**హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ హర్షం**

ఇరిగేషన్‌శాఖలో పలువురు ఇంజినీర్లకు 8 నెలలుగా నిలిపివేసిన వేతనాలు విడుదల చేసేందుకు సర్కారు ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్థికశాఖకు ఆదేశాలను జారీ చేసింది. ఇరిగేషన్‌శాఖలో ఇటీవల పలువురు సీనియర్లు ఉద్యోగ విరమణ పొందడంతో కీలకస్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇరిగేషన్‌శాఖలో పలువురు ఇంజినీర్లకు 8 నెలలుగా నిలిపివేసిన వేతనాలు విడుదల చేసేందుకు సర్కారు ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్థికశాఖకు ఆదేశాలను జారీ చేసింది. ఇరిగేషన్‌శాఖలో ఇటీవల పలువురు సీనియర్లు ఉద్యోగ విరమణ పొందడంతో కీలకస్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో క్షేత్రస్థాయి అవసరాల రీత్యా ఈఎన్సీ, ఎస్ఈలు, ఈఈలు కలిపి 15మంది, డీఈఈలు 20 మంది, ఏఈఈలు 45 మంది కలిపి మొత్తంగా 81మంది ఇంజినీర్లను ఇరిగేషన్‌శాఖ వివిధ ప్రాంతాలను బదిలీ చేసింది. బదిలీలపై నిషేధమున్నా ఎలా బదిలీ చేశారని? ఇది నిబంధనలకు విరుద్ధమని సదరు ఇంజినీర్ల వేతనాలను ఆర్థికశాఖ నిలిపివేసింది.ప్రభుత్వం నిరుడు వర్షాకాలం మొదట్లో శాఖాపరమైన బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసింది. ఆ ఉత్తర్వుల నుంచి ఇరిగేషన్‌శాఖను మినహాయించింది. ఆ మినహాయింపు తర్వాతనే జీవో12 ప్రకారం ఇరిగేషన్‌శాఖ 81 మంది ఇంజినీర్లను బదిలీ చేసింది. ఇదే విషయాన్ని ఫైనాన్స్‌శాఖకు కూడా తెలిపింది.వేతనాలనువిడుదల చేయాలనిచాలాసార్లులేఖలు రాసింది. కానీఆర్థికశాఖ అధికారులు వేతనాలు ఇచ్చేందుకు అంగీకరించలేదు. ఇదే విషయంపై ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో 'ఇంజినీర్లకు వేతనాల్లేవ్' పేరిట ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో సర్కారులో ఎట్టకేలకు కదలిక వచ్చింది. ఈ మేరకు ఆర్థికశాఖకు ఆదేశాలను జారీ చేసింది.



ప్రభుత్వ ఆదేశాలపై హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తంచేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు రాపోలు రవీందర్, ప్రధాన కార్యదర్శి చక్రధర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య అప్పుల బాధతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన



సిద్దిపేటజిల్లా గజ్వేల్ మండలం క్యాసారంలో చోటుచేసుకున్నది.

సీఐగజ్వేల్, ఆగస్టు 15: అప్పుల బాధతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం క్యాసారంలో చోటుచేసుకున్నది. సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. క్యాసారం గ్రామానికి చెందిన సంగపు ఆంజనేయులు(48) పంట సాగుకోసం అప్పు చేశాడు. పంటలు సరిగా పండకపోవడంతో తీవ్ర మనస్తాపంతో శు క్రవారం వేకువజామున పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబీకులు హైదరాబాద్ తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గజ్వేల్ సీఐ రవికుమార్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మరో ఆటో డ్రైవర్ బలి బీ కరీంనగర్‌లో జిల్లాలో పర్లపల్లిలో విషాదంతిమ్మాపూర్, ఆగస్టు 15 : మహిళల ఉచిత ప్రయాణం కోసం తెచ్చిన మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్లను ఆగం చేస్తున్నది. ఉపాధికి దెబ్బకొట్టి రోడ్డున పడేస్తున్నది. ఇటు ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బతుకు బజారుపాలవుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోనే కరీంనగర్ జిల్లాలో ఓ ఆటో డ్రైవర్ ఉపాధి లేక.. ఆటో కిస్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. ఎల్ఎండీ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పర్లపల్లికి చెందిన గోపగానే సంతోష్ (29) కొన్నేళ్లుగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆటో సరిగా నడవక ఓ ఫైనాన్స్‌లో తీసుకున్న కిస్తీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ నెల14న రాత్రి ఉరివేసుకొని చనిపోయాడు

# శ్రీశైలం అన్నప్రసాద పథకానికి హైదరాబాద్ భక్తుని విరాళం



శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారల దేవస్థానంలో జరుగుతున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు శంకర వెంకట కామేశ్వరరావు విరాళం అందజేశారు.శ్రీశైలం అన్నప్రసాద పథకానికి హైదరాబాద్ భక్తుని విరాళంశ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారల దేవస్థానంలో జరుగుతున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు శంకర వెంకట కామేశ్వరరావు విరాళం అందజేశారు. శనివారం నాడు దేవస్థాన పర్యవేక్షకులు ఎం.రవికుమార్‌కు ఆలయ ప్రాంగణంలో 1,06,116 రూపాయలను విరాళమిచ్చారు.ఈ సందర్భంగా దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. అనంతరం ఆయన్ను సత్కరించారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీశైలం ఆలయంలో సౌకర్యాలు : ఈవో శ్రీనివాస రావు



శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల తాకిడికి అనుగుణంగా పలు సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాస్ రావు వెల్లడించారు. నంద్యాల :మల్లికార్జున స్వామి ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల తాకిడికి అనుగుణంగా పలు సౌకర్యాలను ( కల్పిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాస్ రావు వెల్లడించారు. 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆలయ కార్యాలయ భవనం ఎదుట మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను నేడు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే.. రేవంత్‌రెడ్డి ప్రశంసలు



హైదరాబాద్‌లోని హైటెక్ సిటీని ప్రపంచ ఐటీ కేంద్రంగా మార్చిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిన్న మాదాపూర్‌లోని హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ షోలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 1990లలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీ ప్రాజెక్టును ఊహించి, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. "కొందరు గుర్తించబడతారు, మరికొందరు గుర్తించబడరు. కానీ హైటెక్ సిటీ అభివృద్ధికి ఉన్న క్రెడిట్ చంద్రబాబు నాయుడుకే దక్కాలి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.రాజకీయంగా ప్రత్యర్థులు అయినప్పటికీ రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య ఒక ప్రత్యేక బంధం ఉంది. పాలన గురించి చాలామంది యువ రాజకీయ నాయకులకు, రేవంత్‌కు కూడా నేర్పించిన ఘనత చంద్రబాబుకే ఉందని చెబుతారు. హైదరాబాద్ ఐటీ పరిశ్రమకు వెన్నెముకను నిర్మించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. రేవంత్ రెడ్డి బహిరంగంగా చేసిన ఈ ప్రశంస, హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు విధానాలు ఎంతగా ప్రభావం చూపాయో చాటి చెప్పింది.

# కృష్ణుడు చూపిన బాటలో అందరూ నడవాలి

**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్**

**వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన లోకేశ్**

**చివరి వరకు సిద్ధాంతాల కోసం బతికారని కితాబు**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఏపీ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణుడు అవతరించిన రోజు అని అన్నారు. శ్రీకృష్ణుడు చూపిన బాటలో అందరూ నడిచి, తమ జీవితాలను ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు, దివంగత ప్రధాని వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఆయనకు లోకేశ్ నివాళులు అర్పించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి వాజ్ పేయి అని కొనియాడారు. కష్టాలను ఓర్పుతో సహిస్తూనే అద్భుతమైన దార్శనికతను ప్రదర్శించారని కితాబునిచ్చారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చిన గొప్ప నేత వాజ్ పేయి అని పేర్కొన్నారు. తన ప్రసంగాలతో అందరినీ మంత్రముగ్ధులను చేసేవారని అన్నారు. దేశానికి ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

## స్త్రీ శరీరాలను తినే ఆదివాసులు తినకుండా మిగిలిపోయే అవయవం



చనిపోయిన తమ బంధువుల మృతదేహాలను తినే అలవాటు ఉన్న ఓ తెగ గురించి ఆసక్తికరమైన సమాచారం వెల్లడైంది. పండ్ల చెట్ల మధ్య ఒక వ్యాధి వ్యాపిస్తుంది. 1950వ దశకంలో, పాపువా న్యూ గినియాలోని ఒకపా ప్రాంతంలో నివసిస్తున్న ఫోర్ గిరిజన మహిళల్లో నాడీ వ్యవస్థ వ్యాధి కురు విస్తృతంగా వ్యాపించింది. ఈ వ్యాధిపై అధ్యయనం చేసేందుకు వెళ్లిన షిర్లీ లిండెన్‌బామ్ అనే పరిశోధకుడు.. చనిపోయిన వారి మృతదేహాలను ఏం చేశారని గిరిజనులను అడిగారు. దానికి వారు చనిపోయిన వారి మృతదేహాలను మేమే తింటామని చెప్పారు. చనిపోయిన వారి స్త్రీ బంధువుల మృతదేహాలను తినడం ముందరి గిరిజన స్త్రీలలో చనిపోయినవారిని గౌరవించే చర్యగా పరిగణించబడుతుంది. మగవాళ్ళు మనుషులను తినరు! ఈ ఫోర్ మహిళలు గాల్ బ్లాడర్ మినహా మిగిలిన అన్ని అవయవాలను తింటారు. పిత్తాశయం చాలా చేదుగా ఉంటుంది కాబట్టి, వారు దానిని వదిలివేస్తారు. ఈ విధంగా, పరిశోధకుడు షిర్లీ లిండెన్‌బామ్, కురు అనే నాడీ వ్యవస్థ వ్యాధి, చనిపోయినవారిలో కొంతమంది సోకిన మెదడులను తినడం ద్వారా ఫోర్ ప్రజలకు వ్యాపిస్తుందని కనుగొన్నారు. కానీ తోటి మనుషులను తినే ఈ ఆనవాయితీకి 1960ల్లోనే స్వస్తి పలకడం గమనార్హం.

## భూమి లోపల బయటపడ్డ 4 వేల ఏళ్ల నాటి రహస్యం...!



గ్రీస్‌లోని ఓ దీవిలో విమానాశ్రయానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పునాది కోసం భూమిని తవ్వగా, భూగర్భంలో ఉన్న వింత నిర్మాణాన్ని చూసి ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఈ కట్టడాన్ని పరిశోధించగా అది 4వేల సంవత్సరాల నాటి కట్టడమని తేలింది. ఇది ప్రాచీన గ్రీకు నాగరికత రహస్యాలను ఛేదిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నప్పటికీ, అది దేనికి వినియో గించారనే దానిపై వారు అయో మయంలో ఉన్నారు. జెయింట్ వీల్ లాగా కనిపించే ఈ నిర్మాణం క్రీస్తుపూర్వం 1700,2000,మధ్య ఉపయోగించబడిన మినోవాన్ నాగరికత నాటిదని పరిశోధకులు భావిస్తున్నారు. ఎందుకంటే క్రీట్‌లోని స్మారక రాజభవనం కూడా అదే కాలంలో నిర్మించబడింది. అందువల్ల, మినోవాన్ నాగరికతతో సంబంధం ఉన్న గతంలో కనుగొనబడిన నిర్మాణాల మాదిరిగానే ఈ నిర్మాణం యొక్క పనితీరు ఏమిటో శాస్త్రవేత్తలు పరిశోధన కొనసాగిస్తున్నారు. పెద్ద చక్రంలా కనిపించే ఈ నిర్మాణం మొత్తం 19,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. గ్రీక్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రకారం, నిర్మాణం 157 అడుగుల వ్యాసం మరియు మినోవాన్ సమాధులను పోలి ఉంటుంది. ఎందుకంటే ఇటీవల కనుగొనబడిన ఈ నిర్మాణం దగ్గర పురాతన జంతువుల ఎముకలు మరియు అవశేషాలు కనుగొనబడ్డాయి. అందువల్ల, పురాతన కాలంలో ఈ ప్రదేశంలో వివిధ ఆచారాలు నిర్వహించబడతాయని నమ్ముతారు. అందువల్ల ప్రస్తుతం పురావస్తు శాఖ అధికారులు పరిశోధనలు ప్రారంభించడంతో విమానాశ్రయం పనులు నిలిచిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు.

## రోబో' ఆత్మహత్య.. యావత్ ప్రపంచం నివ్వెరపోయే న్యూస్



జీవితంలో కష్టాలను ఎదుర్కోలేక కొందరు మనుషులు ఆత్మహత్య హత్యలు చేసు కుంటారని తెలుసు.. కానీ మర మనిషి 'ఆత్మహత్య' చేసుకోవడం గురించి మీరెప్పుడైనా విన్నారా? ఇదేం విచిత్రం అని ఆశ్చర్యపోతున్నారా? మీరే కాదు.. యావత్ ప్రపంచమే నివ్వెరపోతోంది. ప్రపంచంలోనే తొలిసారిగా దక్షిణ కొరియాలో ఒక రోబో ఇటీవల 'ఆత్మహత్య' చేసుకుంది. గుమీ నగరంలోని సిటీ హాల్ ఆఫీసులో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక రోబో ఉద్దేశ పూర్వకంగానే రెండు మీటర్ల పొడవున్న మెట్ల మీద నుంచి దూకింది. ఏమాత్రం కదలికలు లేని స్థితిలో దాన్ని గుర్తించారు. తనను తాను అంతం చేసుకొనే ముందు రోబో విచిత్రంగా ప్రవర్తించిందని.. ఒకేచోట అదేపనిగా గుండ్రంగా తిరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అధిక పనిభారం లేదా యంత్రంలో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగి ఉండొచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను దేశంలోనే తొలి రోబో ఆత్మహత్యగా స్థానిక మీడియాతోపాటు నెటిజన్లు అభివర్ణిస్తున్నారు. అయితే ఈ ఘటనను 'ఆత్మహత్య'గా పేర్కొనడం నమ్మశక్యంగా అనిపించడం లేదు. ఎందుకంటే.. రోబోలు భావోద్వేగాలకు గురయ్యే లేదా తనను తాను అంతం చేసుకొనే సామర్థ్యం ఉండనందున ఇది ఎలా జరిగి ఉండొచ్చన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రోబో కదలికలకు దోహదపడే నేవిగేషన్ లో లోపాలు, సెన్సార్ల వైఫల్యం, ప్రోగ్రామింగ్ లో బగ్ వల్ల రోబో ఇలా విచిత్రంగా ప్రవర్తించి ఉండొచ్చన్న చర్చ నడుస్తోంది.

# భూభ్రమణంలో మార్పులా..

భూమి నాలుగు పొరలను కలిగి ఉంటుంది. వాటిలో ఇన్నర్ కోర్ (లోపలి పొర) ఘన రూపంలో ఉండి ఇనుము, నికెల్ మూలకాలతో ఏర్పడింది. ఇది భూమికి కేంద్రభాగమని చెప్పవచ్చు. 2010లో ఈ కోర్ భ్రమణం తగ్గుతుందని గమనించారు శాస్త్రవేత్తలు. భూమి ఉపరితలంతో పోలిస్తే, లోపలిపొర భ్రమణం క్రమేపీ మందగిస్తున్నట్లు ఇటీవల పరిశోధనల నివేదిక శాస్త్రవేత్తలు. 'ఇది స్పష్టమైన రుజువు' అంటున్నారు ఎర్త్ సైన్సెస్ ప్రొఫెసర్ మిస్టర్ విడేల్. ఈయన యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా డోర్న్‌సైఫ్ కాలేజ్ ఆఫ్ లెటర్స్, ఆర్ట్స్ అండ్ సైన్సెస్ డీన్ కూడా. భూమి అనేది డైనమిక్ గ్రహం. ఇది ఉనికిలోకి వచ్చినప్పటి నుండి నిరంతరం మార్పులకు లోనవుతూనే ఉంది. భూమి లోపల శక్తివంతమైన ఉష్ణప్రసరణ కణాలుంటాయి. వీటి చలనంలోని హెచ్చుతగ్గుల వలనే భూకంపాలు రావడం, అగ్నిపర్వతాలు పేలి పర్వత శ్రేణులు ఏర్పడటం సంభవిస్తున్నాయి. మన చుట్టూ ఉండే గాలి (వాతావరణం), నీరు (జలాశయాలు), భూమి, జీవులు.. భూవ్యవస్థ కింది ఉపవ్యవస్థలు. ఇవన్నీ పరస్పర సంబంధాన్ని కలిగి ఉంటాయి.

**లోపలి కోర్....**

భూమి లోపలిపొర భూఉపరితలం నుండి 4,800 కిలోమీటర్లు లోపలికి ఉంటుంది. ఇది దాదాపు చంద్రుని పరిమాణంలో ఉంటుంది. అంటే భూమి కంటె ఒకశాతం కన్నా తక్కువ పరిమాణం. అయినా మొత్తం అయస్కాంత క్షేత్ర శక్తిలో పది శాతం ఈ ఇన్నర్‌కోర్‌నే ఆవరించి ఉంటుంది. ఈ అయస్కాంత క్షేత్రమే జీవి మనుగడకు కీలకం. లోపలి కోర్ వెలుపలి భాగంమాత్రం ఇనుము, నికెల్ పదార్థంతో ఉంటుంది. ఇది 2,200 కిమీ మందం, అధిక ఉష్ణోగ్రతను కలిగిన కణ నిర్మితం. ఈ కణాల కదలిక అయస్కాంత క్షేత్రాన్ని సృష్టిస్తుంది. అయస్కాంత క్షేత్రం భూమి వాతావరణం చుట్టూ విస్తరించి ఉంటుంది. ఈ క్షేత్రం కింద ఉండే ద్రవ ప్రవాహం భూ భ్రమణాన్ని సమన్వయ పరుస్తుంది. భూమి లోపలి పొరల నుండి ఉపరితలానికి పయనించే అయస్కాంత తరంగాలు అంతరిక్ష వికిరణానికి లోనుకాకుండా భూమిని రక్షిస్తాయి.

భూమి లోపలి కోర్, భూ ఉపరితలం కంటే చాలా నెమ్మదిగా తిరుగుతున్నట్లు ఇటీవల అధ్యయనంలో శాస్త్రవేత్తలు గుర్తించారు.



లోపలికోర్ భ్రమణవేగం తగ్గటం 2010 నుంచి ప్రారంభమైందని.. 1991-2023 సంవత్సరాల మధ్య దక్షిణ అట్లాంటిక్‌లోని దక్షిణ శాండ్‌విచ్ దీవుల్లో జరిగిన అధ్యయనంలో ఈ విషయం రుజువైందంటారు జాన్ విడేల్, అతని బృందం.

ఆయా పునరావృత భూకంపాల నుండి 121 రీడింగ్ నమూనాలను సేకరించారు. అంతేకాక 1971-1974 మధ్య నిర్వహించిన సోవియట్ అణు పరీక్షల డేటా, ఫ్రెంచ్, అమెరికన్ అణు పరీక్షల డేటాలను కూడా ఈ అధ్యయనంలో పరీక్షించారు. ఈ మార్పును భూకంపాలు, అణు పరీక్షల ద్వారా ఉత్పన్నమయ్యే భూకంప తరంగాలపై అధ్యయనాలు జరిపి నిర్ధారించారు.

**ఇలా నమ్మాల్సివచ్చింది..**

'ఈ మార్పును సూచించే సీస్మోగ్రామ్ (భూమి కదలికలను రికార్డుచేసి చూపించే పరికరం)ను మొదటిసారి చూసినప్పుడు మేము స్టన్ అయ్యాం. దానిపై అనేక పరీక్షలు జరిపినప్పటికీ అదే నమూనాను పదేపదే సూచించడం.. 'ఇదే స్పష్టమైన నిర్ధారణగా నమ్మాం' అంటారు ప్రొఫెసర్ విడేల్. అంతర్గత కోర్ భ్రమణం 2009లో దాదాపుగా ఆగిపోయి, తర్వాత వ్యతిరేక దిశలో తిరగటం ప్రారంభించిందని చైనాలో పెకింగ్ యూనివర్శిటీకి చెందిన జియాడాంగ్ సాంగ్, యి యాంగ్‌ల నివేదిక. 'భూమి యొక్క ఉపరితలానికి సంబంధించి, లోపలి కోర్ ఒక స్వింగ్ లాగా ముందుకు వెనుకకు తిరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ఈ పరిస్థితుల వలన...**

పగలు, రాత్రుల నిడివి ఒక్కొక్కటి ఆరు నెలల వరకు పెరుగుతుంది. వాతావరణంలో అనేక మార్పులు వస్తాయి. గాలి, సముద్ర ప్రవాహాలు భూ భ్రమణం మీదే ఆధారపడి ఉంటాయి. భూ అయస్కాంత క్షేత్రంలో మార్పులు.సంభవిస్తాయి. భూమి గురుత్వా కర్షణ శక్తి తగ్గటం.. రోజుకు 24 గంటల కాలగమనంలో మార్పు రావటం.. ఈ రెండింటిపై లోపలిపొర భ్రమణ వేగంలో వచ్చిన ఈమార్పు గణనీయమైన ప్రభావం చూపుతుందంటున్నారు పరిశోధకులు.

## తక్కువ ధరలో 5జీ ఫోన్ ...
# అయితే దీనిపై ఓ లుక్కేయాల్సిందే..!



ప్రస్తుతం 5జీ స్మార్ట్‌ఫోన్‌లకు డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా 5జీ సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో చాలా మంది 5జీ ఫోన్‌లను షిఫ్ట్ అవుతున్నారు. కంపెనీలు సైతం మార్కెట్లోకి 5జీ ఫోన్‌లను పెద్ద ఎత్తున తీసుకొస్తున్నాయి. అయితే మొదట్లో భారీగా ఉన్న 5జీ ఫోన్‌ల ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. మరీ ముఖ్యంగా రూ. 10వేల బడ్జెట్‌లోనే 5జీ ఫోన్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే తక్కువ బడ్జెట్ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ అవ్వట్లేదు కంపెనీలు. ఇందులో భాగంగానే చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ దిగ్గజం పోకో మార్కెట్లోకి బడ్జెట్ ఫోన్‌ను గతేడాది తీసుకొచ్చింది. దీనిపేరే పోకో ఎమ్6 ప్రో 5జీ. అత్యంత తక్కువ బడ్జెట్‌లో తీసుకొచ్చిన ఈ ఫోన్‌కు మంచి ఆదరణ లభించింది. మరి మీరు కూడా తక్కువ బడ్జెట్‌లో 5జీ ఫోన్ సొంతం చేసుకోవాలనుకుంటే. ఈ ఫోన్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. మరి పోకో ఎమ్6 ప్రో 5జీలో ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి.? దీని ధర ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం.. పోకో ఎమ్6 ప్రో 5జీ ఫోన్ అసలు ధర రూ. 16,999గా ఉండగా అమెజాన్‌లో 41 శాతం డిస్కౌంట్‌తో రూ. 9,999కి లభిస్తోంది. దీంతో పాటు రూ. 250 కూపన్ కూడా డిస్కౌంట్ లభిస్తోంది. ఈ ఫోన్‌ను రూ. 485 ప్రారంభ ఈఎమ్ఐతో సొంతం చేసుకోవచ్చు. ఇక ఈ ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్‌తో తీసుకొచ్చారు. ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టమ్‌తో ఈ ఫోన్ పనిచేస్తుంది. తక్కువ బడ్జెట్‌లో స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్‌ను అందించారు. ఇక ఈ స్మార్ట్ ఫోన్‌లో 6.79 ఇంచెస్‌తో కూడిన ఫుల్‌హెచ్‌డీం స్క్రీన్‌ను తీసుకొచ్చారు. 90 హెజ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ ఈ స్క్రీన్ సొంతం. గొరిల్లా గ్లాస్ 3 లేయర్ స్క్రీన్ ప్రొటెక్షన్‌ను అందించారు. ఓటీటీ కంటెంట్‌ను హెచ్‌డ్ క్వాలిటీలో వీక్షించే అవకాశం కల్పించారు. ఇక కెమెరా విషయానికొస్తే 50 మెగాపిక్సెల్స్‌తో కూడిన రెయిర్ కెమెరాను అందించారు. అలాగే 8 మెగాపిక్సెల్స్ హెూల్ పంచ్ కట్‌అవుట్‌తో కూడిన ఫ్రంట్ కెమెరాను అందించారు.

**తొలిరోజే లక్షల లావాదేవీలు**

**దేశవ్యాప్తంగా ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ సదుపాయం ప్రారంభం**

**తొలి రోజే వాహనదారుల నుంచి విశేష స్పందన**

**ఒక్కరోజే 1.4 లక్షల మంది వార్షిక పాస్‌ల కొనుగోలు**

## ఫాస్టాగ్ వార్షిక పాస్‌కు అనూహ్య స్పందన




జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఫాస్టాగ్ యాన్యువల్ పాస్' సదుపాయానికి అద్భుతమైన స్పందన లభించింది. నిన్న ప్రారంభమైన ఈ పథకానికి తొలి రోజే ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని, లక్షలాది మంది ఈ పాస్‌ను కొనుగోలు చేశారని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) వెల్లడించింది.కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, ఈ సదుపాయం అమల్లోకి వచ్చిన మొదటి రోజు సాయంత్రం 7 గంటల వరకు సుమారు 1.4 లక్షల మంది వినియోగదారులు ఈ వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నారు. అదే సమయంలో టోల్ ప్లాజాల వద్ద సుమారు 1.39 లక్షల లావాదేవీలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1,150 టోల్ ప్లాజాల వద్ద ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.

**ఏడాది పాటు టోల్ టెన్షన్ లేదు**

కేవలం రూ. 3,000 ఒకేసారి చెల్లించడం ద్వారా వాహనదారులు ఏడాది పాటు లేదా 200 టోల్ ప్లాజా క్రాసింగ్‌ల వరకు ఈ పాస్‌ను ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల పదేపదే ఫాస్టాగ్ రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదు. వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే వర్తించే ఈ పాస్‌ను 'రాజమార్గయాత్ర యాప్' లేదా ఎన్‌హెచ్ఏఐ వెబ్‌సైట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. పాస్ కొనుగోలు చేసిన రెండు గంటల్లోనే ఇది యాక్టివేట్ అవుతుంది.

**వినియోగదారులకు పూర్తిస్థాయి మద్దతు**

ఈ పాస్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించినట్లు ఎన్‌హెచ్ఏఐ తెలిపింది. ప్రయాణికుల సందేహాలను నివృత్తి చేసేందుకు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు 1033 జాతీయ రహదారుల హెల్ప్‌లైన్‌ను మరింత బలోపేతం చేశామని, అదనంగా 100 మందికి పైగా సిబ్బందిని చేర్చామని అధికారులు వివరించారు.ప్రస్తుతం దేశంలో ఫాస్టాగ్ వినియోగం సుమారు 98 శాతానికి చేరిందని, 8 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కొత్త వార్షిక పాస్ సదుపాయంతో ప్రయాణాలు మరింత సౌకర్యవంతంగా మారతాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రతిరోజు రాగి జావా తాగితే ఇన్ని ప్రయోజనాలా..!



కొద్దీ సంవత్సరాలుగా అనేక మంది సాంప్రదాయ కాఫీకి బదులుగా ఆరోగ్య ప్రయోజనాల ప్రత్యామ్నాయంగా రాగి జావా బాగా ప్రజాదరణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, రాగి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన డ్రింక్ గా మారుతుంది. రాగి జావా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో ఓ సారి చూద్దాం.

**యాంటీ ఆక్సిడెంట్ గుణాలు......**

రాగి జావాలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి అస్థిర అణువులు. ఇవి కణాలకు నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్ధాప్యంతో సహా వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ కణాలను దెబ్బతినకుండా రక్షించుకోవచ్చు. దాంతో మనం దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**యాంటీ ఇన్ఫమేటరీ ఎఫెక్ట్స్...**

వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. కానీ., దీర్ఘకాలిక వాపు ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దారితీస్తుంది. రాగి జావాలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్స హించడానికి ఎంతగానో సహాయపడతాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా.. మీరు తాపజనక పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.


**మెదడు పనితీరు మెరుగుపడింది...**

రాగి జావాలోని కెఫిన్ కంటెంట్ జ్ఞాపకశక్తి, దృష్టి, మానసిక స్థితితో సహా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కెఫిన్ ఒక ఉద్దీపనకారిగా పనిచేస్తుంది. ఇది అప్రమత్తత, ఏకాగ్రతను పెంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడం,ఉత్పాదకతను సులభతరం చేస్తుంది. అదనంగా, రాగి జావాలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడును వయస్సు సంబంధిత క్షీణత నుండి రక్షించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. ఇది అల్జీమర్స్ వంటి న్యూరో డెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది...**

రాగి ఒక ముఖ్యమైన ఆరోగ్యకరమైన ఖనిజం. ఇది రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి జావా తాగడం ద్వారా.. మీరు మీ శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి, అంటువ్యాధులు, అనారోగ్యాల నుండి మీ రక్షణను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడవచ్చు. రాగి యాంట ీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందని తేలింది. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో శక్తివంతమైన మిత్రదేశంగా మారింది. మీ దినచర్యలో రాగి జావాను చేర్చడం ద్వారా, మీరు మీ రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చు.

## బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలంటే ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి..?




లోన్ తీసుకోవడానికి సిబిల్ స్కోర్ చాలా అవసరం.. ఇది తక్కువగా ఉండే బ్యాంకులు అస్సలు లోన్ ఇవ్వవు.. ఒకవేళ ఇచ్చినా చాలా ఎక్కువ ఇంట్రస్ట్‌కు ఇస్తాయి.. అసలు బ్యాంకు నుండి రుణం పొందాలంటే ఎంత సిబిల్ ఉండాలి..? CIBIL స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది రుణం పొందాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించే ముఖ్యమైన అంశాలలో ఒకటి. మంచి క్రెడిట్ స్కోర్ అనేది ఆర్థిక స్థిరత్వానికి ప్రతిబింబం. తక్కువ %జ×దీ×రూ% స్కోర్ రుణం పొందడం కష్టతరం చేస్తుంది.

**CIBIL స్కోర్ ఎంత ఉండాలి..?**

క్రెడిట్ స్కోర్ అనేది 300 నుండి 900 వరకు ఉండే సంఖ్య. రుణగ్రహీత యొక్క క్రెడిట్ చరిత్ర, క్రెడిట్ కార్డ్‌లు లేదా తిరిగి చెల్లించే సామర్థ్యం వంటి వాటి ఆధారంగా ఒక వ్యక్తి యొక్క స్కోర్ 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్‌గా పరిగణించబడుతుంది. రుణం కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఒక వ్యక్తి యొక్క క్రెడిట్ స్కోర్‌ను వారి క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి ప్రాథమికంగా తనిఖీ చేస్తాయి. ఒక వ్యక్తి తన రుణ చెల్లింపులను డిఫాల్ట్ చేస్తే, అది అతని క్రెడిట్ స్కోర్‌ను కూడా ప్రభావితం చేస్తుంది.

**మంచి క్రెడిట్ స్కోర్ అంటే ఏమిటి?**

మంచి క్రెడిట్ స్కోర్ సాధారణంగా 720 మరియు 900 మధ్య ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉండటం వలన వేగంగా రుణం పొందడం సులభం అవుతుంది. క్రెడిట్ స్కోర్ 600 కంటే తక్కువ ఉంటే రుణం పొందడం కష్టమవుతుంది. 600 - 699 మధ్య సిబిల్ స్కోరు చాలా అసమానమైనది. మంచి క్రెడిట్ స్కోర్ 700 - 799 మధ్య ఉంటుంది. అధిక క్రెడిట్ స్కోర్ ఇప్పటికీ ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్ మీరు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లిస్తారనడానికి సంకేతం. క్రెడిట్ కార్డుల వాడకం క్రెడిట్ స్కోర్‌పై తీవ్రంగా ప్రభావితం చూపిస్తుంది. మీ దగ్గర క్రెడిట్ కార్డు ఉండి వాడకపోయినా, లేదా అధికంగా వాడినా మీ సిబిల్ ప్రభావితం అవుతుంది.

## టీబీ డ్యాంకు భారీగా వరద ఆయకట్ట రైతన్నలో చిగురుస్తున్న ఆశలు



కర్ణాటక రాష్ట్రం హొస్పేట వద్దఉన్న టీబీడ్యాం

జలాశయానికి భారీగా వరద నీరువచ్చి చేరుతోంది. గాజునూరు జలాశయం నుంచి విడుదలచేస్తున్న నీరంతా తుంగభద్ర జలాశయానికి చేరుతోంది. సోమవారం నాటికి 6308 క్యూసెక్కులుగా ఉన్న ఇన్ ఫ్లో మంగళవారం నాటికి11854 క్యూసెక్కులకు పెరిగిందన్నారు. ప్రస్తుత డ్యామ్ లో 1633 అడుగులకు నీటిమట్టానికి గాను1584. 15 అడుగులకు నీరు చేరింది. హెచ్ఎల్సి ఆయకట్ట రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నీరు..లీటర్ ఇన్ని లక్షలా?



నీరు లేకుండా ప్రపంచం ఉండదని అందరికి తెలిసిన విషయమే.భూమిపై ఉన్న అన్ని జీవులకు నీరు చాలా ముఖ్యమైనది. మనుగడ, పెరుగుదలకు నీరు అవసరం.మానవ శరీరం దాదాపు 60% నీటితో నిండిఉంది. శరీరంలోని జీర్ణక్రియ, పోషకాలను అన్ని భాగాలకు రవాణా చేయడంలో నీర తోడ్పడుతుంది. హైడ్రేషన్ లేకుండా మనం ఏమీ చేయలేము. మన శరీరంలో నీటి శాతం కొద్దిగా తగ్గినా మన శరీరం అలసిపోతుంది. జీవరాశులకు అతీతంగా వ్యవసాయం, ఆరోగ్యం,పరిశ్రమలకు నీరు చాలా ముఖ్యమైనది. పంటలకు నీరందించేందుకు, పశువుల పెంపకానికి నీరు అవసరం. నీటిని వివిధ పారిశ్రామిక కార్యకలాపాలకు ఉపయోగిస్తారు. అందుకే నీరు ప్రతి మనిషి ప్రాథమిక హక్కు అని చెబుతున్నప్పటికీ నీరు నేడు మార్కెట్ లో విస్తారంగా వ్యాపించి ఉంది. ఈ సందర్భంలో, ప్రపంచం లోనే అత్యంత ఖరీదైన బాటిల్ వాటర్ జపాన్‌లోని ఫిలికో జ్యువెలరీ కంపెనీ వాటర్ బాటిల్ నుండి వచ్చింది. దీని ధర $ 1,390. అంటే భారతీయ పరిభాషలో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ. 1,16,000. ఫిలికో జ్యువెలరీ కంపెనీ నీటిని వేరు చేసేది నీటి స్వచ్ఛత మాత్రమే కాదు, దాని విలాసవంతమైన ప్యాకేజింగ్ వల్ల చాలా మంది కొనుగోలు చేస్తారు. ముందుగా ఈ నీటిని గోబీ అనే ప్రదేశంలో ఉన్న సహజ నీటి బుగ్గ నుండి తీసుకుంటారు. ఇది సీసాలో అందంగా రూపొందించిన నాణ్యమైన సీసాలలో విక్రయిస్తారు. నీటి ధర ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, చాలా మంది ఈ వాటర్ బాటిల్ విలాసానికి కొనుగోలు చేస్తారు.స్వచ్ఛమైన నీటిని పొందడం చాలా మందికి సవాలుగా మారింది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అటువంటి సంస్థల నుండి నీరు కూడా ప్రజలు వినియోగిస్తారు.


# విదేశీ చిప్‌లపై ట్రంప్ కొరడా.. భారీ సుంకాలకు రంగం సిద్ధం

**విదేశీ సెమీకండక్టర్ల దిగుమతులపై భారీ సుంకాలకు రంగం సిద్ధం**

**వచ్చే వారంలోనే టారిఫ్‌లపై అధికారిక ప్రకటన చేయనున్న ట్రంప్**

**అమెరికాలో తయారీని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఇక్కడ ప్లాంట్లు పెట్టని కంపెనీలపై 100 శాతం వరకు పన్నుల భారం**



శాంసంగ్, ఎస్‌కే హైనిక్స్ వంటి సంస్థల్లో నెలకొన్న ఆందోళన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెమీకండక్టర్ల దిగుమతులపై కఠిన వైఖరి అవలంబించనున్నారు. విదేశాల నుంచి వచ్చే చిప్‌లపై భారీ సుంకాలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. వచ్చే వారం లేదా ఆ తర్వాత వారంలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌కే హైనిక్స్ వంటి దక్షిణ కొరియా టెక్ దిగ్గజాలు అమెరికా విధానాలతో ఆందోళనలో పడ్డాయి.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చల కోసం అలాస్కాకు వెళ్తున్న సమయంలో ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. "మొదట తక్కువ స్థాయిలోనే సుంకాలు ఉంటాయి. విదేశీ కంపెనీలు అమెరికాకు వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడానికి ఇది ఒక అవకాశం. నిర్దిష్ట గడువులోగా ఇక్కడ తయారీ ప్రారంభించకపోతే, ఆ తర్వాత చాలా ఎక్కువ మొత్తంలో సుంకం చెల్లించాల్సి ఉంటుంది" అని ఆయన వివరించారు.గత వారం కూడా ట్రంప్ మాట్లాడుతూ, చిప్‌లపై దాదాపు 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భావించినప్పుడు, దిగుమతులను నియంత్రించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే 'ట్రేడ్ ఎక్స్‌ప్యాన్షన్ యాక్ట్ 1962'లోని సెక్షన్ 232ను ఉపయోగించి ఈ సుంకాలను విధించనున్నారు.

**పుతిన్‌తో చర్చలు అసంపూర్ణం**

ఇదిలా ఉండగా, అలాస్కాలోని యాంకరేజ్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్‌లో సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు జరిగిన ఈ చర్చలు ఫలించలేదు. అయితే, భేటీ "చాలా ఫలప్రదంగా", "నిర్మాణాత్మకంగా" జరిగిందని ఇరువురు నేతలు పేర్కొన్నారు."చాలా విషయాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కొన్ని కీలక అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. పూర్తి ఒప్పందం కుదిరే వరకు ఏదీ ఖరారైనట్లు కాదు" అని ట్రంప్ సమావేశం అనంతరం వ్యాఖ్యానించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత, యుద్ధాన్ని ఆపేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాల్లో భాగంగా ఆరేళ్ల తర్వాత ట్రంప్, పుతిన్ సమావేశమవడం గమనార్హం.

# బాబోయ్ బాహుబలి కారు భయ్యా.! ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..

టాటా పంచ్, టాటా నెక్సాన్ ఎలక్ట్రిక్ కార్లకు గట్టి పోటీనిచ్చిన విండ్సర్ హై రేంజ్ వేరియంట్ అయిన విండ్సర్ ప్రో ఇప్పుడు మార్కెట్లోకి వచ్చింది. ఈ కారు ఎంత రేంజ్ ఇస్తుంది. ఎలా డ్రైవ్ చేయవచ్చు.? ఇప్పుడు చూద్దాం.. మార్కెట్‌లోని పోటితత్వాన్ని తట్టుకుంటూ ఎప్పటికప్పుడు న్యూ మోడల్ కార్లను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తోంది ఎంజీ మోటార్స్. ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో టాటా పంచ్, టాటా నెక్సాన్ లాంటి వాటికీ గట్టి పోటీనిస్తూ.. ఇటీవల ఎంజీ మోటార్స్ విండ్సర్ మోడల్‌ను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఇక ఇప్పుడు దాని 2.0 వెర్షన్ కింద విండ్సర్ ప్రోను లాంచ్ చేసింది. ఇది ఒక్కసారి చార్జ్ చేస్తే 449 కి.మీ. దూరం ప్రయాణిస్తుంది. టీవీ9 బృందం మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కు %వీ+% విండ్సర్ ప్రోలో ప్రయాణించి.. కారు స్పెసిఫికేషన్లపై రివ్యూ చేసింది. %వీ+% విండ్సర్ ప్రోలో 52.9 బ్యాటరీ అమర్చబడి ఉంది. అలాగే నాలుగు టైర్స్‌కి హెక్టర్ అల్లాయ్ వీల్స్ లుక్ ఇచ్చారు. అలాగే ఈ కారుకు ఇప్పుడు ఎలక్ట్రిక్ టెయిల్ గేట్ కూడా ఉంది. బ్యాటరీ ప్యాక్ పెరగడం వల్ల కారు బూట్ స్పేస్ తగ్గింది. ఇది %వీ+% విండ్సర్ %జుఎ% కంటే 25 లీటర్లు తక్కువ ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ కారు ప్రారంభ ధర రూ. 17.49 లక్షలుగా ఉంది. అలాగే బ్యాటరీ సెపరేట్‌గా తీసుకుంటే.. దీని ధర రూ. 12.49 లక్షలుగా ఉంది. ఈ ధర మొదటి 8000 బుకింగ్‌లకు మాత్రమే. ఫస్ట్ 24 గంటల్లోనే ఈ కారు సేల్స్ జోరుగా సాగాయి. షిల్లాంగ్ లాంటి కొండ ప్రాంతంలో ఈ కారును అత్యంత సులువుగా నడపవచ్చు. ఇతర %ఖాఖఎ%లు లేదా క్రాస్‌ఓవర్ల మాదిరిగా ఇది బోల్డ్‌గా లేకపోయినప్పటికీ.. కొండ ప్రాంతాలలోని చిన్న, ఇరుకైన రోడ్లపై ఈ కారును సునాయాసంగా నడపవచ్చు. గట్టి సస్పెన్షన్‌తో చక్కటి సౌండ్ ఇన్సులేషన్‌తో ఈ కారు మీకు మంచి రైడ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ %వీ+% విండ్సర్ ప్రోను పూర్తిగా ఛార్జ్ చేస్తే.. దాదాపుగా 320 కిమీ నుంచి 350 కిమీ. డ్రైవ్ చేయవచ్చు. ఇక కారులోని టచ్‌స్క్రీన్‌పై ఉన్న ఆప్షన్స్‌ను కంట్రోల్ చేయడం అంత తేలికైన పని కాదు. కారులో స్విచ్‌లు లాంటివి ఎక్కువగా లేకపోవడంతో.. ప్రతీసారి టచ్ స్క్రీన్ ద్వారా ప్రక్రియను పూర్తి చేయడం కష్టతరం అని చెప్పొచ్చు.




**ఆటోమోటివ్ ప్రపంచంలో ఓ సంచలనం..**

మోటార్స్ ఆటోమోటివ్ ప్రపంచంలో ఓ సంచలనం అని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా సరికొత్త మోడల్స్ మార్కెట్‌లోకి అందుబాటులో ఉంచుతూ.. మిగతా పోటీదారులకు గట్టి పోటీనిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఈ కార్ల తయారీలో అందరూ మహిళలే పాల్గోవడం గమనార్హం. బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ వంటి ఆవిష్కరణలను పరిశ్రమలో మొదటిసారిగా తెచ్చింది ఈ సంస్థే. మొదట ఇది మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. తర్వాత కామెట్‌తో మార్కెట్‌లో విప్లవాన్ని తెచ్చింది. ఇక విండ్సర్ కారు అయితే.. పోటీదారులను ఆశ్చర్యపరిచింది. ఇది టాటా మోటార్స్ పంచ్, నెక్సాన్ వంటి మోడల్స్‌కి పోటీనిచ్చింది. ఒక్క టాటా పంచ్, టాటా నెక్సాన్ మాత్రమే కాదు.. హ్యుందాయ్ క్రెటా టాటా కియా వంటి కార్లకు కూడా పోటీనిస్తోంది.




# జస్ట్ మిస్డ్ కాల్, తో ఫ్రీగా మీ పీఎఫ్ అకౌంట్ బ్యాలెన్స్ తెలుసుకోవచ్చు!

## స్టెప్ బై స్టెప్ ఇలా ఫాలో అయిపోయింది..




మేఎ 14, 2025

ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్ చెక్ చేయడానికి పాస్‌బుక్ వెబ్‌సైట్‌తో మీరు సమస్యలను ఎదుర్కొంటున్నారా? చింతించకండి! ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేష మిస్డ్ కాల్ సర్వీస్, సర్వీస్ వంటి అవాంతరాలు లేని ప్రత్యామ్నాయాలను అందిస్తుంది. ఇంటర్నెట్ యాక్సెస్ అవసరం లేకుండా లేదా సాంకేతిక లోపాలను నావిగేట్ చేయకుండా మీ బ్యాలెన్స్‌ను తక్షణమే చెక్ చేసుకోవచ్చు. %జూఖీ% పాస్‌బుక్ వెబ్‌సైట్ డౌన్ అయితే లేదా మీరు లాగిన్ సమస్యలను ఎదుర్కొంటే మిస్డ్ కాల్, సేవలతో మీ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకుందాం. మిస్డ్ కాల్ సర్వీస్ ఉపయోగించి బ్యాలెన్స్ ఎలా తనిఖీ చేయాలి?యూనిఫైడ్ పోర్టల్‌లో మొబైల్ నంబర్ తో యాక్టివేట్ అయి ఉండాలి. లలో ఏదైనా ఒకటి అందుబాటులో ఉండాలి. బ్యాంక్ ఖాతా నంబర్. ఆధార్ పాన్. ఇక ఆ తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 9966044425 కు డయల్ చేయండి. రెండు రింగ్‌ల తర్వాత కాల్ దానికదే డిస్‌కనెక్ట్ అవుతుంది. కాల్ కట్ అయిన కొద్ది సేపటికే మీ తాజా బ్యాలెన్స్, చివరి సహకార వివరాలతో మీకు వస్తుంది. అయితే ఈ సర్వీస్ పూర్తయిన యాక్టివేట్ చేయబడిన సభ్యులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. మీరు సమస్యలను ఎదుర్కొంటే మీ కంపెనీ లేదా పోర్టల్ ద్వారా మీ అప్డేట్ చేసుకోవాలి.

**సర్వీస్ ఉపయోగించి బ్యాలెన్స్ ఎలా తనిఖీ చేయాలి?**

మీ బ్యాలెన్స్‌ను తక్షణమే యాక్సెస్ చేయడానికి సేవ మరొక ఆఫ్‌లైన్ పద్ధతి అందుబాటులో ఉంది. దీని కోసం మీ యాక్టివేట్ చేయబడి, ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాతో లింక్ అయి ఉండాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి పంపాలి. పోర్టల్‌లో పూర్తి చేయాలి. 7738299899 కు అని మేసేజ్ పంపాలి. స్థానంలో మీ 12-అంకెల యూనివర్సల్ ఖాతా నంబర్‌ను ఎంటర్ చేయాలి. స్థానంలో మీకు నచ్చిన భాషలోని మొదటి మూడు అక్షరాలను (ఉదా., ఇంగ్లీష్ కోసం , హిందీ కోసం మరాఠీ కోసం మొదలైనవి) ఎంటర్ చేయాలి.

**ఉదాహరణ:** జూఖీూనూ 123456789012 జుచీ బ్యాలెన్స్, చివరి సహకారం, వివరాలతో కూడిన %హామీూ% మీకు అందుతుంది. ముందస్తుగా క్లెయిమ్ చేసే ముందు వడ్డీ జమ చేయబడిందో లేదో తెలుసుకోవడానికి, విత్‌డ్రా అర్హతను తెలుసుకోవడానికి మీరు మీ బ్యాలెన్స్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

# వారసత్వపు ఆస్తులపై కుమార్తెలకు హక్కు నిల్.. ప్రత్యేక పరిస్థితులు ఇవే..!

ప్రస్తుత రోజుల్లో కుటుంబాల్లో ఆస్తి వివాదాలు సర్వసాధారణంగా మారాయి. సోదరుల మధ్య, తల్లిదండ్రులు, పిల్లల మధ్య, ఆడ బిడ్డల మధ్య కూడా ఆస్తి వివాదాలు తలెత్తుతూ ఉంటాయి. ముఖ్యంగా కుమార్తెలకు ఆస్తి వాటాపై ఎప్పటి నుంచో గొడవలు ఉంటూ ఉంటాయి. అయితే వారసత్వ ఆస్తిపై కుమార్తెలకు హక్కులు ఉంటాయి. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఆ ఆస్తులపై కుమార్తెలకు హక్కులు ఉండవని నిపుణులు చెబుతున్నారు. హిందూ వారసత్వ (సవరణ) చట్టం, 2005 ప్రకారం కుమార్తెలకు వారి తండ్రి ఆస్తిలో సమాన హక్కులను కల్పించింది. అయితే ఈ హక్కు నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది. తండ్రి తన సొంత సంపాదనతో ఆస్తిని కొనుగోలు చేస్తే దానిపై అతనికి పూర్తి హక్కులు ఉంటాయి. అతను ఆస్తిని అమ్మినా, బహుమతిగా ఇచ్చినా, లేదా తన వీలునామాలో ఎవరికైనా ఇచ్చినా, నిర్ణయం పూర్తిగా అతనిదే. అది పూర్వీకుల ఆస్తి కాకపోతే కుమార్తెలకు ఆటోమేటిక్ చట్టపరమైన హక్కు ఉండదు. అయితే తండ్రి తన వీలునామాలో కుమార్తె గురించి పేర్కొంటే ఆమె ఆస్తికి అర్హులు అవుతుంది.

**2005 కి ముందు విభజన**

పూర్వీకుల ఆస్తిని 2005 కి ముందు చట్టబద్ధంగా విభజించి రిజిస్టర్ చేస్తే, కుమార్తెలు దానిపై హక్కులు పొందలేరు. కోర్టులు అలాంటి మునుపటి విభజనలను చెల్లుబాటు అయ్యేవిగా సమర్థించాయి. అయితే విభజన అసమానంగా ఉంటే దానిని కోర్టులో సవాలు చేయవచ్చు.

**బహుమతిగా ఇచ్చిన ఆస్తి**

పూర్వీకులు ఆస్తిని ఎవరికైనా బహుమతిగా ఇచ్చి, ఆ గిఫ్ట్ డీడ్ చట్టబద్ధంగా చెల్లుబాటు అయితే కుమార్తెలకు ఆ ఆస్తిపై హక్కు ఉండదు. చట్టబద్ధంగా ఇచ్చిన అలాంటి బహుమతులను చట్టం రద్దు చేయదు.

**హక్కు విడుదల**

కుమార్తె డబ్బు లేదా ఇతర ప్రయోజనాల కోసం ఆస్తిలో తన వాటాను స్వచ్ఛందంగా వదులుకునే ఒప్పందంపై సంతకం చేస్తే ఉదాహరణకు, ఆమె తన హక్కును కోల్పోతుంది. అయితే ఒప్పందం ఒత్తిడి లేదా మోసంతో సంతకం చేస్తే ఆమె దానిని కోర్టులో సవాలు చేయవచ్చు.

**వీలునామా నుంచి మినహాయింపు**




తండ్రి చెల్లుబాటు అయ్యే వీలునామాను రూపొందించి తన కుమార్తెను ఆస్తిని వారసత్వంగా పొందకుండా స్పష్టంగా మినహాయిస్తే ఆమెకు వాటా లభించదు. చట్టం వీలునామాకు ప్రాధాన్యత ఇస్తుంది. అయితే బలవంతం లేదా మోసంతో వీలునామాను రూపొందిస్తే ఆమె దానిని చట్టపరంగా సవాలు చేయవచ్చు.

**ట్రస్ట్‌కు ఆస్తి బదిలీ**

ఆస్తిని ట్రస్ట్‌కు బదిలీ చేసినా లేదా చట్టబద్ధంగా వేరొకరికి బదిలీ చేసినా కుమార్తెలకు దానిని వారసత్వంగా పొందే హక్కు ఉండదు. ట్రస్ట్‌లో ఉన్న ఆస్తులు చట్టం ప్రకారం రకిస్తారు.

# మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్..త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే..!



ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2025లో భారత్‌లో లాంచ్ కాబోయే కార్ల గురించి కీలక విషయాలను తెలుసుకుందాం. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రిలీజవ్వబోయే ఈవీ వార్ల గురించి తెలుసుకుందాం.

**కియా క్లావిస్ ఈవీ**

కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు.

**ఎంజీ ఎం9**

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యు ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

**మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ**

మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షన్‌లో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**టాటా హారియర్ ఈవీ**

2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.

# నష్టాల్లో మొదలైన మార్కెట్లు.. 106 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. బ్లూ చిప్ స్టాక్స్, ఆసియా మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో నష్టాల్లో మొదలయ్యాయి. 30 షేర్ల బీఎస్‌ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ ప్రారంభ ట్రేడింగ్‌లో 106.78 పాయింట్లు పతనమై.. 81,223.78 పాయింట్లకు చేరుకుంది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 38.45 పాయింట్లు తగ్గి.. 24,628.45 పాయింట్లకు చేరుకుంది. ప్రస్తుతం సెన్సెక్స్ 280.95 పాయింట్లు తగ్గి.. 81,049.61 పాయింట్ల వద్ద కొనసాగుతుంది. నిఫ్టీ 58.85 పాయింట్ల తగ్గి 24,608.05 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. సెన్సెక్స్‌లో పవర్ గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లు నష్టాలను చవిచూశాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ లాభాలను నమోదు చేశాయి. ఇదిలా ఉండగా.. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు బుధవారం రూ.931.80 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్‌ఎస్‌ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ నష్టాలతో ట్రేడవుతున్నాయి.

# కొనసాగుతున్న క్రెటా హవా




**ఏప్రిల్-2025లో అమ్ముడైన కార్ల వివరాలు**

| మాడల్ | యూనిట్లు | వృద్ధి (%లో) |
|---|---|---|
| క్రెటా | 17,016 | 10.16 |
| డిజైర్ | 16,996 | 7.40 |
| బ్రెజ్జా | 16,971 | -1 |
| ఎర్టిగా | 15,780 | 16.51 |
| స్కార్పియో | 15,534 | 4.91 |
| నెక్సాన్ | 15,457 | 38.40 |
| స్విఫ్ట్ | 14,592 | 256.42 |
| ఫ్రాంక్స్ | 14,345 | 0.41 |
| వ్యాగన్ ఆర్ | 13,413 | -24.86 |
| బాలెనో | 13,180 | -6.19 |

**టాప్-10 మాడళ్లలో తొలిస్థానంలో హ్యుందాయ్ మాడల్**

న్యూఢిల్లీ, మే 14: కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ హవా కొనసాగుతున్నది. గత నెలలో దేశవ్యాప్తంగా అమ్ముడైన టాప్-10 మాడళ్లలో మారుతికి చెందిన ఏడు కార్లకు చోటు లభించింది. కానీ, మొదటి స్థానంలో హ్యుందాయ్‌కు చెందిన క్రెటా ఈసారి తొలి స్థానాన్ని దక్కించుకున్నట్టు దేశీయ వాహన తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది. టాప్-10 కార్లు, ఎస్‌యూవీలలో 17 వేల యూనిట్లతో క్రెటా తొలి స్థానంలో నిలిచింది. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 15,447 యూనిట్లతో పోలిస్తే 10 శాతం పెరిగాయని తెలిపింది. ఆ తర్వాతి స్థానాల్లో మారుతికి చెందిన డిజైర్, బ్రెజ్జా, ఎర్టిగాలకు చోటు లభించగా..మహీంద్రాకు చెందిన స్కార్పియో ఆ తర్వాతి స్థానం లభించింది. టాప్-10 జాబితాలో టాటా మోటార్స్‌కు చెందిన వాహనాలకు చోటు లభించలేదు. గత నెలలో మొత్తంగా 1.60 లక్షల యూనిట్ల ఎస్‌యూవీలు అమ్ముడయ్యాయి.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు



ముంబై, మే 14: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 182.34 పాయింట్లు లేదా 0.22 శాతం పెరిగి 81,330.56 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 81,691.87 స్థాయిని తాకడం విశేషం. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 88.55 పాయింట్లు లేదా 0.36 శాతం అందుకుని 24,666.90 వద్ద నిలిచింది. గత నెల ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ 3.16 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. ఇవి మదుపరులను పెట్టుబడుల దిశగా నడిపించాయి. ఇక ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి. జపాన్ సూచీ మాత్రం నష్టపోయింది.

**మెటల్ రంగ షేర్లు గరిష్ఠంగా 2.46 శాతం పుంజుకున్నాయి.**

**ఇండస్ట్రియల్స్, రియల్టీ, కమోడిటీస్, చమురు-గ్యాస్, ఐటీ రంగాల షేర్లూ లాభపడ్డాయి.**

**బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.63 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 1.19 శాతం పెరిగాయి.**

**టాటా స్టీల్ షేర్ విలువ అత్యధికంగా 3.88 శాతం పెరిగింది.**

**టెక్ మహీంద్రా, మారుతీ, మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, టీసీఎస్, ఎయిర్‌టెల్ షేర్లూ మెరిశాయి.**

# ఏజీఐతో స్టాండర్డ్ గ్లాస్




హైదరాబాద్, మే 14: రాష్ట్రానికి చెందిన ఇంజినీరింగ్ సేవల సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్(ఎస్‌జీఎల్‌టీఎల్)..జపాన్‌కు చెందిన ఏజీఐ గ్రూపుతో జట్టుకట్టింది. తన అనుబంధసంస్థయైన జీఎల్ హ్యాక్కోకు చెందిన గ్లాస్-లైన్డ్ షెల్, ట్యూబ్ హీట్ ఎక్స్ఛేంజర్లను 20 ఏండ్లపాటు ఇక్కడ తయారు చేయడంతోపాటు మార్కెటింగ్ చేసుకోవడానికి వీలుపడనున్నదొాఓట 6ఈ సందర్భంగా ఎస్‌జీఎల్‌టీఎల్ ఎండీ నాగేశ్వర రావు కందుల మాట్లాడుతూ..భారత్‌లో ఈ నూతన శ్రేణి గ్లాస్ లైన్డ్ షెల్ ప్రాడక్ట్‌లను ఉత్పత్తి చేస్తున్న తొలి సంస్థ మాదే కావడం విశేషమన్నారు. ఫార్మాస్యూటికల్, కెమికల్ ఇండస్ట్రీస్‌లు చాలాకాలంగా గ్రాఫైట్ హీట్ ఎక్స్ఛేంజర్లపై ఆధారపడుతున్నాయని, ఈ నూతన శ్రేణి ఉత్పత్తులో వీటిపై ఆధారపడటం తగ్గనున్నదన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 17 - 08 - 2025

# ఆఫీస్కు సన్నీ లియోన్.. ఫొటోలో అసభ్యకరంగా..



బాలీవుడ్ నటి సన్నీలియోన్ గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ సొంతమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో మోడలింగ్ చేసిన ఆమె.. ఆ తర్వాత సినిమాలకు పరిమితమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస ఆఫర్స్ దక్కించుకుంటున్న బ్యూటీ.. పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. తన అందచందాలతో మెప్పిస్తుంది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ లో నటించి పాపులర్ అయిన ముద్దుగుమ్మ.. తెలుగులో కూడా సందడి చేసింది. ఇప్పటికే పలు సాంగ్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కరెంట్ తీగ, గరుడ వేగ వంటి పలు సినిమాలతో మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు త్రిముఖలో మరో ఐటెం సాంగ్ లో కనపడనుంది సన్నీలియోన్. సాహితీ దాసరి, ఆకృతి అగర్వాల్ తో కలిసి గిప్పా గిప్పా పాటలో కనువిందు చేయనుండడం పక్కా. మొత్తానికి ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వాలిపోతూ సక్సెస్ అందుకుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా సన్నీ లియోన్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ.. తన అంద చందాలు ఆరబోస్తూ.. సందడి చేస్తుంటుంది. క్రేజీ ఔట్ ఫిట్స్ వేసుకుంటూ గ్లామర్ తో మైమరిపించడం సన్నీకి వెన్నతో పెట్టిన విద్య అనుకోవాలి. సన్నీ లియోన్ కు తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టి ఎలా ఆకర్షించాలో బాగా తెలుసని చెప్పాలి. ఆమె కేవలం గ్లిట్జ్, గ్లామర్ తోనే కాకుండా.. తన బబ్లీ నెస్, వినయపూర్వకమైన వ్యక్తిత్వంతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే తాజాగా వీడియో పోస్ట్ చేసింది. ఈరోజు ఆఫీసులోకి అడుగుపెట్టినప్పుడు చూసిన దాన్ని మీరు నమ్మలేరంటూ రాసుకొచ్చింది. ఆ వీడియోలో ఆమె ఆఫీస్ కు వెళ్తుండగా.. ఎడిటర్ ఓ ఫోటోను ఎడిట్ చేస్తుంటారు. పిక్ ను జూమ్ చేసి చూస్తుంటారు. ఆ సమయంలో వెనక నుంచి వీడియో తీసి పోస్ట్ చేసింది సన్నీ లియోన్. ఎవరూ దాన్ని నమ్మలేరని తెలిపింది. షాక్ అయినట్లు ఎక్స్ప్రెషన్ ఇచ్చింది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెటిజన్లు, అభిమానులు తెగ రెస్పాండ్ అవుతున్నారు. రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు.

# రష్మిక సోలో కాదు.. విజయ్ తోనే..

స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. చేతి నిండా సినిమాలు ఉన్నా.. క్షణం తీరిక లేకుండా షూటింగ్స్ లో పాల్గొంటున్నా.. చిన్న గ్యాప్ వచ్చినా వెకేషన్స్ కు వెళు _ంటారు. ఎప్పటికప్పుడు ఆమె ఎయిర్ పోర్ట్ కు వచ్చిన/ వెళ్లిన విజువల్స్ వైరల్ అవుతుంటాయి. అదే సమయంలో రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన కాసేపటికే స్టార్ హీరో విజయ్ దేవరకొండ కనిపిస్తుంటారు. ఇద్దరూ కలిసి వెళ్తారో.. లేక అక్కడ వెళ్లాక కలుస్తారో తెలియదు. కానీ వెంట వెంటనే ఎయిర్ పోర్ట్ లో దర్శనమిస్తుంటారు. అయితే రీసెంట్ గా ఫారిన్ వెళ్లారు రష్మిక. ఆ తర్వాత విజయ్ మాత్రం కనిపించలేదు. – సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! ఎందుకోనని అంతా ఆలోచిస్తే.. ఆయన రీసెంట్ గా ఓ కేసు విచారణ నేపథ్యంలో ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. దీంతో రష్మిక సింగిల్ గానే వెళ్లారు. అయితే వెళ్లడం ఒక్కరే గానీ.. ఇప్పుడు విజయ్ ను కలిసినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తాజాగా అమెరికాలో దర్శనమిచ్చారు. అమెరికాలోని న్యూయార్క్ లో జరగనున్న ఇండియా డే పరేడ్ లో పాల్గొనున్నారు. కో- గ్రాండ్ మార్షల్స్ గా వ్యవహరించనున్నారు. ఆ విషయాన్ని ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్- ఎఫ్ఐఏ నిర్ధారించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు విజయ్.. రష్మికను కలవడానికి చాలా చిన్న గ్యాప్ మాత్రమే ఇచ్చారని చెప్పాలి. – ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? అదే సమయంలో విజయ్, రష్మిక డేటింగ్ లో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. దానిపై వారు అఫీషియల్ గా అనౌన్స్ చేయనప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. ఎందుకంటే విజయ్, రష్మిక పరోక్షంగా వెల్లడిస్తూనే ఉన్నారు. తామిద్దరం రిలేషన్ లో ఉన్నామని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే..



రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు విజయ్. స్పై జోనర్ లో అన్నదమ్ముల కథతో రూపొందించిన ఆ సినిమాతో మెప్పించారు. అదే సమయంలో రష్మిక ఇటీవల కుబేర మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. ఇప్పుడు అనేక సినిమాల్లో నటిస్తున్నారు. వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# ‘నాకు అస్సలు వద్దు!’..



ట్యాగ్ పూర్తిగా తీసేసిన స్టార్ హీరోయిన్ అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే సౌత్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ఫ్యాన్స్ సొంతం చేసుకున్న ఆమె.. ఎప్పుడూ బిజీ బిజీగా ఉంటారు. అయితే రజినీకాంత్ ను కోలీవుడ్ సూపర్ స్టార్ అని అంతా పిలుస్తుండగా.. నయన్ ను లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకునేవారు. కానీ కొన్ని నెలల క్రితం నయనతార ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తనకు ఆ ట్యాగ్ వద్దు అనుకుంటున్నట్లుగా నోట్ లో చెప్పుకొచ్చారు. తనను నయనతార మాత్రమే అనాలని చెప్పారు. – సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! అభిమానులు, మీడియా ప్రతినిధులు, సినీ ప్రియులు అంతా నయనతార అనే పిలవాలని కోరారు. దీంతో అప్పట్లో ఆమె నిర్ణయంతో వైరల్ గా మారారు. సోషల్ మీడియాలో అన్ని వర్గాల ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆ విషయం మళ్ళీ నెట్టింట వైరల్ గా మారింది. పేరు ముందు ట్యాగ్ పూర్తిగా తీసుకున్నారు నయన్. నయన్ అప్ కమింగ్ మూవీస్ లో డియర్ స్టూడెంట్స్ కూడా ఒకటి. మలయాళ కథానాయకుడు నివిన్ పౌలీ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. లవ్ యాక్షన్ డ్రామా చిత్రం తర్వాత నయన, నివిన్ ఇప్పుడు మరోసారి జతకడుతున్నారు. అప్పుడు మంచి హిట్ అందుకోగా.. ఇప్పుడు కామెడీ డ్రామా డియర్ స్టూడెంట్స్ పై కూడా సూపర్ బజ్ నెలకొంది. – ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? రీసెంట్ గా మేకర్స్ ఆ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ కార్డ్స్ లో నయన్ తార పేరుపై అందరూ ఫోకస్ చేశారు. చూడీదార్ డ్రెస్ లో ఉన్న హీరోయిన్ ను పరిచయం చేస్తూ.. నయనతార అనే వేశారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన నయనతార అందుకు తగ్గట్లే ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. డిసెషన్ తీసుకోవడమే కాదని.. ఫాలో అవ్వడం చాలా ముఖ్యమని కొందరు చెబుతున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా నయనతార ట్యాగ్ తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీనిబట్టి చూస్తే నయన్ అప్ కమింగ్ అన్ని చిత్రాల్లో ఆమె పేరు ముందు ఇకపై ఎలాంటి ట్యాగ్ ఉండదని డియర్ స్టూడెంట్స్ మూవీ టీజర్ తో అందరికీ క్లారిటీ వచ్చేసినట్లే.

# తలుపులు తెరవబడ్డాయ్’ బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా?





అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉండి.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ మరోసారి శ్రీనివాస్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన రాక్షసుడు మూవీ రాగా, ఇప్పుడు మరోసారి కిష్కింధపురితో సందడి చేయనున్నారు. మిస్టీరియస్ హారర్ థ్రిల్లర్ గా రూపొందుతున్న కిష్కింధపురిని చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. మేకర్స్ సెప్టెంబర్ 12వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, గ్లింప్స్ వేరే లెవల్ లో ఉండి.. ఆడియన్స్ ను విపరీతంగా ఆకర్షించాయి. ఇప్పుడు తాజాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం టీజర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. హారర్ మ్యూజిక్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఓ రూమ్ లో చిన్నపాప ఉండగా.. తలుపులు సౌండ్ చేస్తుంటాయి. ఆ తర్వాత చిన్నారి మిస్ అవుతుంది. అప్పుడే నమస్కారం.. ఈరోజు శుక్రవారం.. 9-8 -1989 ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయ్.. పునః ప్రసారాలు నేటితో మొదలవుతాయి అంటూ బ్యాక్ గ్రౌండ్ లో డైలాగ్ వస్తుంది. ఆ తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ సీరియల్ లుక్ లో కనిపిస్తారు. రహస్యాన్ని చేధించే వ్యక్తి రోల్ పోషిస్తున్నట్లు ఉన్నారు. అయితే టీజర్ లో పాత భవనం, భయానక స్థితిగతులు, మనిషి సజీవదహనవ్వడం, బస్సు కాలిపోవడం వంటి ఘటనలు చూపించారు మేకర్స్. తద్వారా సినిమా కోసం ఓ సరికొత్త ప్రపంచాన్ని డైరెక్టర్ సృష్టించినట్లు అర్థమవుతోంది చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విజువల్స్ కథాంశానికి కరెక్ట్ గా సరిపోయినట్లు అనిపిస్తోంది. సాహు గారపాటి నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. గ్రిప్పింగ్ హారర్ మిస్టరీగా రూపొందుతున్న సినిమా టీజర్ ఓవరాల్ గా గూస్ బంప్స్ తెప్పిస్తోందని చెప్పాలి. సినిమాపై అంచనాలు కూడా పెంచుతోంది. మరి మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# చీర కట్టులో వింక్‌బ్యూటీ అందం చూశారా?



మలయాళ సినిమా ‘ఒరు అదార్ లవ్’తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్.మలయాళ సినిమా ‘ఒరు అదార్ లవ్’తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు మోస్ట్ పాపులర్ కావడానికి ప్రధాన కారణం ఒరు అదార్ లవ్ లోని పాటలో ముద్దుగన్ పేల్చడం, కన్ను గీటడం అనే విషయం తెల్సిందే. ఓవర్ నైట్‌లో సోషల్ మీడియా సెన్సేషన్ అయిన ఈ వింక్ బ్యూటీ సినిమాల్లో వరుసగా నటించింది. మొదటి సినిమా ఒరు అదార్ లవ్ ఫ్లాప్ కాగా, ఆ తర్వాత సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. ఒకటి రెండు సినిమాలు కాస్త పర్వాలేదు అన్నట్లుగా నిలిచినా ఓవరాల్‌గా హీరోయిన్‌గా ప్రియా ప్రకాష్ వారియర్‌కి కచ్చితంగా తీవ్రంగా నిరాశను మిగిల్చాయి అనడంలో సందేహం లేదు. ఆమె నటిగా మరిన్ని సినిమాలు చేస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. లైనప్ బాగానే ఉంది.. మరి ఆ సినిమా పరిస్థితేంటి? స్కిన్ షో ఫోటోలతో వైరల్ ఓవర్ నైట్ స్టార్‌డం దక్కడంతో సోషల్ మీడియాలో మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను దక్కించుకున్నారు. దాదాపుగా 77 లక్షల మందిని ఫాలోవర్స్‌గా కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ఈ అమ్మడు అప్పుడప్పుడు చీర కట్టు ఫోటోల వల్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది అనే విషయం తెల్సిందే. తాజాగా ఈమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చీర కట్టు ఫోటోల్లో ఈ అమ్మడి అందంకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న ప్రియా ప్రకాష్ వారియర్‌కి అదృష్టం కలిసి రావడం లేదని, అందుకే ఆఫర్లు పెద్దగా రావడం లేదని కొందరు అంటున్నారు. – ‘తలుపులు తెరవబడ్డాయ్’.. బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా? ప్రియా ప్రకాష్ వారియర్ చీర కట్టు ఫోటోలు చేసిన చిన్నా చితకా సినిమాలు పెద్దగా కలిసి రావడం లేదు. అందుకే ప్రియా ప్రకాష్ వారియర్ ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఈఅమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఇలాంటి అందమైన చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈసారి చీర కట్టులో కాస్త ఓల్డ్ గెటప్‌లో, ఏజ్ ఎక్కువ ఉన్న సాదారణ గృహిణి మాదిరిగా ప్రియా ప్రకాష్ ఫోటోలు ఉన్నాయి. అందమైన ప్రియా ప్రకాష్ వారియర్ ఇలా కూడా చాలా అందంగా ఉందని కొందరు అంటున్నారు. నడుము అందం చూపిస్తూ ప్రియా ప్రకాష్ వారియర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# హజీవనం, డేటింగ్ యాప్స్ పై కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పెళ్లయిన పురుషులతో సంబంధాల విషయంలో సమాజం ఎప్పుడూ మహిళలనే దోషిగా చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... తన వ్యక్తిగత జీవితంపై వచ్చే విమర్శలతో పాటు, నేటితరం డేటింగ్ పోకడలపై కూడా ఘాటుగా స్పందించారు.కెరీర్‌లో రాణించాలనే తపన ఉన్న యువతులను పెళ్లయి, పిల్లలున్న పురుషులు తమవైపు ఆకర్షించుకోవాలని ప్రయత్నించినప్పుడు.. సమాజం మొత్తం ఆ అమ్మాయినే వేలెత్తి చూపుతుందని కంగనా అన్నారు. ఇలాంటి సందర్భాల్లో పురుషుడి తప్పును ఎవరూ చూడరని, కేవలం మహిళనే నిందిస్తారని ఆమె అభిప్రాయపడ్డారు. “ఎదిగే వయసులో ఉన్న అమ్మాయిలతో పెళ్లయిన వ్యక్తి సంబంధం పెట్టుకోవాలని చూస్తే, అది అతని తప్పు కాదా? కానీ నింద మాత్రం అమ్మాయి మీదే వేస్తారు” అని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా, ఆధునిక డేటింగ్ యాప్‌ల వాడకంపై కూడా ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాటిని “సమాజంలోని మురికి కాలువలు”గా అభివర్ణించారు. ఆత్మవిశ్వాసం కొరవడిన వారు, ఇతరుల గుర్తింపు కోసం ఆరాటపడే వారే ఇలాంటి యాప్‌లను ఆశ్రయిస్తారని ఆమె విమర్శించారు. యువత తమ జీవిత భాగస్వాములను చదువుకునే రోజుల్లో గానీ, పెద్దలు కుదిర్చిన వివాహాల ద్వారా గానీ ఎంచుకోవడం ఉత్తమమని ఆమె సూచించారు.లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లు మహిళలకు ఏమాత్రం సురక్షితం కావని కంగనా స్పష్టం చేశారు. ఇలాంటి సహజీవనంలో అమ్మాయి గర్భం దాల్చితే కుటుంబం నుంచి ఎలాంటి మద్దతు లభించదని, దీనివల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. మొత్తంగా ఆధునిక సంబంధాల కన్నా సంప్రదాయ పద్ధతులే శ్రేయస్కరమనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332